VELTHURU TELUGU DAILY

# వెలుతురు


తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : బుధవారం 05.08.2026

సంపుటి : 09 సంచిక : 57 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com





## మోదీ నా అత్యంత సన్నిహిత మిత్రుల్లో ఒకరు

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ వేదికపై ఇజ్రాయెల్‌కు బలమైన మద్దతు అందిస్తున్న కీలక దేశాల్లో భారత్ ఒకటని నెతన్యాహు అన్నారు. ఇజ్రాయెల్ అంతర్జాతీయంగా ఒంటరిగా ఉందనే ప్రచారం వాస్తవం కాదని స్పష్టం చేశారు. భారత్‌తో పాటు అనేక దేశాలతో దౌత్య, ఆర్థిక, సాంకేతిక, భద్రతా రంగాల్లో సహకారం నిరంతరం విస్తరిస్తోందని వెల్లడించారు.భారత్‌లో ఇజ్రాయెల్‌కు లభిస్తున్న ఆదరణ తమకు ఎంతో విలువైనదని నెతన్యాహు పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య పరస్పర విశ్వాసం, సన్నిహిత సంబంధాలు మరింత బలపడుతున్నాయని, భవిష్యత్తులో వ్యూహాత్మక భాగస్వామ్యం కొత్త స్థాయికి చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారత్–ఇజ్రాయెల్ మధ్య ఇప్పటికే రక్షణ, వ్యవసాయం, సాంకేతికత, సైబర్ భద్రత, ఆవిష్కరణలు వంటి కీలక రంగాల్లో సన్నిహిత సహకారం కొనసాగుతోంది. ఇటీవలి కాలంలో ఇరు దేశాల నాయకత్వం మధ్య పెరిగిన సాన్నిహిత్యంతో ద్వైపాక్షిక సంబంధాలు మరింత వేగంగా బలోపేతమవుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన సందర్భంగా పలు కీలక ఒప్పందాలు కుదిరిన నేపథ్యంలో, తాజా వ్యాఖ్యలు ఇరు దేశాల సంబంధాలకు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## హరీశ్‌రావు క్షుద్ర పూజలు చేసింది నిజమే

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్, హరీశ్‌రావు ఈ ఏడాది మార్చి 2న తమిళనాడులోని తిరుచ్చి, జూన్ 1న కర్ణాటకలోని శివమొగ్గకు వెళ్లారని తెలిపారు. ఆ తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. తిరుపతి పర్యటన సందర్భంగా మీడియాతో మాట్లాడినా, అఘోరీ ఆలయానికి వెళ్లిన విషయాన్ని ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు.తెలంగాణలో వర్షాలు పడకుండా, కరువు రావాలని కోరుతూ హరీశ్‌రావు క్షుద్ర పూజలు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ప్రజల సంక్షేమం కోసం దేవుడిని ప్రార్థించడం సహజమేనని, అయితే ప్రజలకు కీడు జరగాలని పూజలు చేశారనేది తీవ్ర ఆందోళన కలిగించే అంశమని వ్యాఖ్యానించారు. రాజకీయ స్వార్థం కోసమే ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని విమర్శించారు.ఈ ఆరోపణలకు సంబంధించిన విషయాలను బయటపెట్టినందుకే కాంగ్రెస్ నేతలు అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌లకు లీగల్ నోటీసులు పంపించారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అయితే ఆ నోటీసులకు తాము భయపడబోమని స్పష్టం చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా గతంలో అఘోరాలతో క్షుద్ర పూజలు చేశారనే ప్రచారం జరిగిందని మహేశ్ గౌడ్ అన్నారు. ఇప్పుడు హరీశ్‌రావుపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆ ప్రచారంపై కూడా సందేహాలు బలపడుతున్నాయని వ్యాఖ్యానించారు. యాదగిరిగుట్టకు వెళ్లి చేసిన పూజల గురించి ప్రజలకు వివరణ ఇవ్వాలని హరీశ్‌రావును డిమాండ్ చేశారు.అయితే ఇవన్నీ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలు మాత్రమే. ఈ ఆరోపణలపై హరీశ్‌రావు లేదా బీఆర్ఎస్ నుంచి ఇప్పటి వరకు అధికారిక స్పందన వెలువడలేదు.

## పేదలను వేధించేందుకు హైడ్రా

(మొదటి పేజీ తరువాయి)

హైడ్రా ప్రస్తుతం పేదల ఇళ్లను కూల్చివేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వేధింపుల సంస్థగా మారిందని ఆరోపించారు. ప్రభుత్వానికి అధికారులను నియమించే విచక్షణాధికారం ఉండొచ్చని, కానీ పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేసే అధికారం ఎవరూ ఇవ్వలేదని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుని హైడ్రాను ఏర్పాటు చేశారని ఈటల విమర్శించారు. ఒకప్పుడు హిట్లర్ ప్రజలను వేధించి విధ్వంసం సృష్టించగా, ఇప్పుడు హైడ్రా పేరుతో తెలంగాణ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.నలభై, యాభై ఏళ్ల క్రితం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి చెరువులు, కాలువల సమీపంలో కష్టపడి ఇళ్లు నిర్మించుకున్న పేదల నివాసాలను ఇప్పుడు కూల్చివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా నివసిస్తున్న కుటుంబాలను ఒక్కసారిగా నిరాశ్రయులను చేయడం అన్యాయమన్నారు.తమకు అనుకూలంగా ఉన్న బడా వ్యక్తులకు భూములు కట్టబెట్టడం, ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై ఒత్తిడి తీసుకురావడానికే హైడ్రాను ఒక ఆయుధంగా ఉపయోగిస్తున్నారని ఈటల ఆరోపించారు. ప్రస్తుతం హైడ్రా భయంతో హైదరాబాద్‌లో ఇళ్లు కొనుగోలు చేయడానికే ప్రజలు వెనుకంజ వేస్తున్నారని అన్నారు.రెవెన్యూ, మున్సిపల్, హోం శాఖల కంటే హైడ్రా ఒక సుప్రీం శాఖలా వ్యవహరిస్తోందని ఈటల విమర్శించారు. కోర్టుల ఆదేశాలను కూడా పట్టించుకోకుండా వ్యవహరిస్తోందని ఆరోపించారు. చివరకు హైడ్రా సీఎం రేవంత్ రెడ్డి మాటైనా వింటుందో లేదో అనుమానం కలుగుతోందని ఎద్దేవా చేశారు.అయితే ఇవి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన ఆరోపణలు మాత్రమే. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రభుత్వం లేదా హైడ్రా నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉంది.

## కల్తీ మసాలాలపై హెచ్ - ఫాస్ట్ భారీ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

- ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- కల్తీ ఆహార కేసుల విచారణకు త్వరలో ప్రత్యేక సిట్

**వెలుతురు, హైదరాబాద్, ఆగస్టు 4:**

నగరంలో ఆహార కల్తీకి పాల్పడుతున్న ముఠాలపై హెచ్–ఫాస్ట్ (హెచ్ఎఫ్ఎస్ టీ) అధికారులు భారీ స్థాయిలో దాడులు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ఒకేసారి చేపట్టిన సోదాల్లో పెద్ద ఎత్తున కల్తీ మసాలా దినుసులు, ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ వెల్లడించారు.నగరంలోని 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించగా, 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు, 89.15 టన్నుల ముడి పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల్లో మూడు క్రిమినల్ కేసులు నమోదు చేసి ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. మరికొంత మంది పాత్రపై కూడా విచారణ కొనసాగుతోందని చెప్పారు.దర్యాప్తులో నకిలీ మసాలాల తయారీలో అత్యంత ప్రమాదకరమైన పదార్థాలను వినియోగించినట్లు బయటపడిందన్నారు. మసాలాలకు ఆకర్షణీయమైన రంగు, బరువు, రూపం తీసుకురావడానికి సింథటిక్ రంగులు, క్లాత్ డైలు, టాల్కమ్ పౌడర్లు, ఇండస్ట్రియల్ కలర్స్, రైస్ బ్రాన్ ఆయిల్ వంటి పదార్థాలను ఉపయోగించినట్లు గుర్తించినట్టు వివరించారు. ఆహార తయారీలో ఉపయోగించరాని రసాయనాలను కలపడం వల్ల వినియోగదారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు.ఇలాంటి కల్తీ మసాలాల వినియోగంతో కాలేయం, మూత్రపిండాలు, జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని సజ్జనార్ స్పష్టం చేశారు.ఆహార కల్తీని పూర్తిగా అరికట్టేందుకు హెచ్–ఫాస్ట్ ఆధ్వర్యంలో తనిఖీలు మరింత విస్తృతంగా కొనసాగుతాయని తెలిపారు. కల్తీ ఆహార పదార్థాలకు సంబంధించిన కేసుల దర్యాప్తును వేగవంతం చేసేందుకు త్వరలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజలు నాణ్యతలేని లేదా అనుమానాస్పద ఆహార పదార్థాలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## సెప్టెంబర్ 1 నుంచి ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ తప్పనిసరి

- ప్రభుత్వ ఖర్చు తగ్గింపుతో పాటు ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్ లక్ష్యం
- ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక ఫైబర్ కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టి
- 'ఇంటింటికీ ఇంటర్నెట్' కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచన

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 4:**



తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ–ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో టీ–ఫైబర్ సేవల విస్తరణపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.నిర్ణీత గడువులోగా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి టీ–ఫైబర్ కనెక్టివిటీ అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి సూచించారు. సెప్టెంబర్ 1 తర్వాత ఏ ప్రభుత్వ శాఖ కూడా ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తూ బిల్లులు చెల్లించరాదని స్పష్టం చేశారు.ప్రభుత్వ నిధులను ఆదా చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఒకే డిజిటల్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు శ్రీధర్‌బాబు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు వినియోగిస్తున్న టీ–స్వాన్ (T-SWAN) నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ–ఫైబర్‌కు బదిలీ చేయాలని అధికారులకు గడువు విధించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక టీ–ఫైబర్ కనెక్టివిటీ కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. అత్యాధునిక డిజిటల్ మౌలిక వసతులతో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఇంటింటికీ ఇంటర్నెట్' కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని శ్రీధర్‌బాబు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల వరకు నాణ్యమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్ణీత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసి తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ కనెక్టివిటీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఇందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి కోరారు.

## హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్.. నేడు భారీ వర్షాలు

- హైదరాబాద్‌లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం
- నగరానికి ఎల్లో హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ కేంద్రం
- తెలంగాణ వ్యాప్తంగా మేఘావృత వాతావరణం కొనసాగనున్న సూచనలు
- పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- కామారెడ్డిలో అత్యధికంగా 18.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు

**వెలుతురు, హైదరాబాద్, ఆగస్టు 4:**



నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్న నేపథ్యంలో తెలంగాణలో మరోసారి వర్షాలు విస్తరించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ముఖ్యంగా హైదరాబాద్‌లో ఇవాళ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముండటంతో నగరానికి ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.వాతావరణ కేంద్రం అంచనా ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా ఆకాశం మేఘావృతంగా ఉండనుంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశముందని పేర్కొన్నారు.ఇక నిన్న క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో ఉత్తర తెలంగాణ జిల్లాలు, హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.వర్షపాతం వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా 18.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసినట్లు అధికారులు వెల్లడించారు.రాబోయే గంటల్లో కూడా వర్షాలు కొనసాగవచ్చని వాతావరణ శాఖ సూచించింది. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని అధికారులు సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు, వాహనదారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

## పకడ్బందీగా పోలీస్ ఉద్యోగ నియామకాలు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**



పోలీస్ ఉద్యోగ నియామకాల భర్తీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం 7437 పోస్టుల భర్తీ ప్రక్రియపై నిఘా వర్గాలు ముఖ్యమంత్రికి కీలక సమాచారం అందించాయి. నియామక ప్రక్రియకు ఎలాగైనా భంగం కలిగించాలని కొన్ని రాజకీయ పార్టీలతో పాటు ఇతర శక్తులు (vested interests) ప్రయత్నిస్తున్నట్లు నిఘా వర్గాలు సీఎం దృష్టికి తీసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో డీజీపీ సీవీ ఆనంద్ తో పాటు పోలీస్ ఉన్నతాధికారులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇటీవల విడుదలైన నోటిఫికేషన్ కు సంబంధించి నియామక ప్రక్రియను పకడ్బందీగా, పూర్తి పాదర్శకంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. నియమ నిబంధనలను అనుసరించి ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ప్రశ్నపత్రాల తయారీ, ముద్రణ, రవాణాతో పాటు అన్ని ప్రక్రియలలో అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ముఖ్యంగా కోచింగ్ సెంటర్స్ పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. నియామక పరీక్షల నిర్వహణపై సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల్లో ఎలాంటి దుష్ప్రచారం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేసే దళారులు, నకిలీ వెబ్ సైట్లు, సోషల్ మీడియా అకౌంట్లపై సైబర్ క్రైమ్ విభాగంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణ పూర్తయ్యే వరకు సైబర్ సెక్యూరిటీ, ఇంటలీజెన్స్ విభాగం పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ అత్యవసర సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, డీజీపీ సీవీ ఆనంద్, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్, పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ వి.వి.శ్రీనివాస రావు, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీపై అభ్యంతకర పోస్టులు.. కిషన్ రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 4:**

దేశ ప్రధాని నరేంద్ర మోదీపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై చట్టప్రకారం ఫిర్యాదు చేయడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రధానిపై అసభ్యకర పోస్టుల వ్యవహారంలో ప్రముఖ సోషల్ మీడియా సంస్థ 'మెటా'పై కేసు నమోదు చేసిన డీసీపీ ఆనంద్ బాబును తెలంగాణ ప్రభుత్వం హుటాహుటిన బదిలీ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. చట్టానికి బద్ధుడై, విధి నిర్వహణలో రాజ్యాంగం ప్రకారం వ్యవహరించిన ఒక ఐపీఎస్ అధికారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలని శిక్షించారని ఆరోపించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన ప్రత్యక్ష ఆదేశాల మేరకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ డీసీపీని బదిలీ చేశారని కిషన్‌రెడ్డి సంచలన ఆరోపణ చేశారు. నిజాయితీగా పనిచేస్తూ, చట్టాన్ని అమలు చేసే అధికారులపై కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం వేటు వేస్తోందని ధ్వజమెత్తారు. నిష్పాక్షికంగా వ్యవహరించాల్సిన పోలీసు వ్యవస్థను తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాదని హితవు పలికారు. ఇటువంటి చర్యలు అధికారుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలో సోషల్ మీడియా సంస్థలు నిబంధనలను అతిక్రమిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. గతంలో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చట్టవిరుద్ధంగా ఫోన్ ట్యాపింగ్‌లు చేస్తూ తీవ్రస్థాయిలో అధికార దుర్వినియోగానికి పాల్పడిందని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తోందని విమర్శించారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ నిబంధనలను ఏమాత్రం లెక్కచేయకుండా కాంగ్రెస్ నాయకులు ప్రవర్తిస్తున్నారని ఫైర్ అయ్యారు.తమిళనాడులో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో నడుస్తున్న తమిళగ వెట్రి కజగం (టీవీకే) ప్రభుత్వంలో ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే నెపంతో ప్రతిపక్ష నాయకుడిని వెంటనే అరెస్ట్ చేశారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. కానీ తెలంగాణలో మాత్రం ప్రధానిపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై చట్టబద్ధంగా చర్యలు తీసుకున్న అధికారులకే శిక్ష పడుతోందని కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. రేపు ఒకవేళ రాహుల్ గాంధీపై ఎవరైనా సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే కూడా ఇదే రీతిలో మౌనంగా ఉండి వదిలేస్తారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు.తెలంగాణ ప్రాధాన్యత కలిగిన ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కాపాడుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే సింగరేణి సంస్థకు తాజాగా మూడు ప్రధాన బొగ్గు బ్లాక్‌లను (కోల్ బ్లాక్స్) కేటాయించామని అధికారికంగా ప్రకటించారు. ఇందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు పీకేఓసీ బ్లాక్‌ను సింగరేణి యాజమాన్యానికి నేరుగా కేటాయించినట్లు వివరించారు.మణుగూరు బొగ్గు బ్లాక్ వేలంలో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా అనేక ప్రైవేటు కంపెనీలు ముందుకు వచ్చినప్పటికీ, సింగరేణి సంస్థ భవిష్యత్తును మరియు అక్కడి కార్మికుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుందని కిషన్‌రెడ్డి వివరించారు. నైనీ, తాడిచర్ల బ్లాక్–2 తో పాటు మణుగూరు పీకేఓసీ బ్లాక్‌లను సింగరేణికి కేటాయించడం రాష్ట్ర పారిశ్రామిక రంగానికి ఎంతో శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ నూతన బ్లాక్‌ల లభ్యతతో సింగరేణి సంస్థ మళ్లీ లాభాల బాట పట్టి, నూతన ఉత్తేజంతో ముందుకు సాగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.గతంలో పాలించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు సింగరేణి సంస్థను తమ స్వార్థ రాజకీయాల కోసం పూర్తిగా దోచుకున్నాయని కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇరు పార్టీల పాలనలో నిధుల దుర్వినియోగం, నిర్లక్ష్యం వల్ల సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోయిందని చెప్పారు. అయితే మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాత్రం సింగరేణి మనుగడకు, తెలంగాణ కార్మికుల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యమిస్తూ సంస్థ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటోందని స్పష్టం చేశారు.

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : బుధవారం 05.08.2026

సంపుటి : 09 సంచిక : 57 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com


2

## హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్.. నేడు భారీ వర్షాలు

- నైరుతి రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు

# మోదీ నా అత్యంత సన్నిహిత మిత్రుల్లో ఒకరు

- భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తామని ప్రకటన
- ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించిన ఇజ్రాయెల్ ప్రధాని
- ప్రపంచ వేదికపై భారత్ మద్దతు ఎంతో విలువైనదన్న నెతన్యాహు
- రక్షణ, సాంకేతికత సహా పలు రంగాల్లో సహకారం విస్తరిస్తోందని వెల్లడి
- ఇజ్రాయెల్ ఒంటరిగా ఉందనే ప్రచారాన్ని ఖండించిన ప్రధాని
- ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం

### భారత్‌తో బంధాలకు ప్రాధాన్యం: నెతన్యాహు



**జెరూసలేం, వెలుతురు, ఆగస్టు 4:**

భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ తనకు అత్యంత సన్నిహిత మిత్రుల్లో ఒకరని పేర్కొంటూ, భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యానికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.

▶ మిగతా 2లో

## మోదీపై అభ్యంతకర పోస్టులు.. కిషన్ రెడ్డి ఆగ్రహం

- ఆ పోస్టులపై ఫిర్యాదు చేయడం రాజ్యాంగ హక్కు అన్న కేంద్ర మంత్రి
- మెటాపై కేసు నమోదు చేసిన డీసీపీ బదిలీని తప్పుబట్టిన కిషన్‌రెడ్డి
- రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వర్తించిన అధికారిని శిక్షించించారని ఆరోపణ
- రాహుల్ ఒత్తిడితోనే డీసీపీపై వేటు వేశారని కేంద్రమంత్రి సంచలన



వ్యాఖ్యలు

- పోలీసు అధికారుల బదిలీలతో కాంగ్రెస్ చట్టాన్ని పక్కనబెడు తోందని ఆగ్రహం

2

## రేవంత్ రెడ్డికి నామినేషన్ పత్రం నింపడం కూడా రాదు


12

- బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఘాటు వ్యాఖ్యలు
- విద్యాశాఖ చదువుకున్న వారికి అప్పగించాలని డిమాండ్

## పకడ్బందీగా పోలీస్ ఉద్యోగ నియామకాలు



- పరీక్షల నిర్వహణపై ప్రత్యేక నిఘా
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం

2

## హరీశ్‌రావు క్షుద్ర పూజలు చేసింది నిజమే



- ఆధారాలు ఉన్నాయన్న టీపీసీసీ చీఫ్
- మాజీ మంత్రి హరీశ్‌రావుపై మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు
- తమిళనాడు, కర్ణాటక పర్యటనలపై వివరణ ఇవ్వాలని డిమాండ్
- ప్రజలకు కీడు జరగాలని క్షుద్ర పూజలు చేశారంటూ విమర్శలు
- లీగల్ నోటీసులకు భయపడ బోమన్న టీపీసీసీ అధ్యక్షుడు
- కేసీఆర్‌పై గతంలో వచ్చిన ప్రచారాన్నీ ప్రస్తావించిన మహేశ్ గౌడ్
- ఆరోపణలపై బీఆర్ఎస్ స్పందన రావాల్సి ఉంది

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 4:**

బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. హరీశ్‌రావు క్షుద్ర పూజలు చేశారని, దీనికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

▶ మిగతా 2లో

## పేదలను వేధించేందుకు హైడ్రా

- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శ
- పేదల ఇళ్లను కూల్చివేసే అధికారాన్ని ఎవరికీ ఇవ్వలేదని వ్యాఖ్య
- హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుని హైడ్రా ఏర్పాటు చేశారంటూ సీఎం రేవంత్‌పై విమర్శ
- భయంతో నగరంలో ఇళ్లు కొనడానికే ప్రజలు వెనుకడుగు వేస్తున్నారని ఆరోపణ
- బడా బాబులకు లబ్ధి


2

చేకూర్చేందుకే హైడ్రాను ఉపయోగిస్తు న్నారని వ్యాఖ్య

- కోర్టుల ఆదేశాలను కూడా పట్టించు కోవడం లేదని ధ్వజం

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 4:**

హైడ్రాపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు.

## సెప్టెంబర్ 1 నుంచి ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ తప్పనిసరి

- అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో టీ-ఫైబర్ సేవలు అమలు చేయాలని ఆదేశం
- ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలకు ప్రభుత్వ శాఖలు స్వస్తి చెప్పాలని మంత్రి స్పష్టం
- టీ-స్వాన్ నెట్‌వర్క్‌ను పూర్తిగా టీ-


2

ఫైబర్‌కు బదిలీ చేయాలని గడువు

## వరంగల్‌లో రెండో అతిపెద్ద క్యాన్సర్ హాస్పిటల్

- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి
- ఈ ఏడాది ఆఖరు చివరికి అందుబాటులోకి హాస్పిటల్
- వరంగల్ ప్రజాప్రతి నిధులు, అధికా రులతో మంత్రి


12

సమీక్ష

- ఎంజీఎంలో మరో 9 రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు


10

## ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

- కేజీబీవీ భవనాల ప్రారంభోత్సవంలో మంత్రి సీతక్క పిలుపు
- విజేతలుగా నిలవాలని విద్యార్థులకు మంత్రి సీతక్క సూచన
- వెంకటాపూర్ మండలంలో రూ. 2.30 కోట్లతో కేజీబీవీ భవనాలు

## సభకు రావడానికి మోదీ, షా భయపడుతున్నారు

- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు
- రామమందిర నిధుల చోరీ సమాధానం చెప్పాలని డిమాండ్
- విద్యార్థులపై లాఠీచార్జ్‌పై నోరు విప్పాలన్న ఖర్గే
- సభను మోదీ, షాలు అవమానిస్తున్నారని ఆరోపణ


12

- సభలో మాట్లాడే అవకాశం ఇవ్వకపో వడంపై అసంతృప్తి

## కల్తీ మసాలాలపై హెచ్-ఫాస్ట్ భారీ దాడులు

- 25.3 టన్నుల స్వాధీనం
- నగరవ్యాప్తంగా 13 మసాలా వ్యాపార సంస్థల్లో ఆకస్మిక సోదాలు
- 25.3 టన్నుల కల్తీ మసాలాలు, 89.15 టన్నుల ముడి పదార్థాల స్వాధీనం
- మూడు క్రిమినల్


2

కేసులు నమోదు.. ముగ్గురు నిందితుల అరెస్ట్

- సింథటిక్ రంగులు, క్లాత్ డైలు, టాల్కమ్ పౌడర్లతో కల్తీ చేసినట్లు గుర్తింపు

# హైదరాబాద్‌లో ప్రారంభమైన బ్రిక్స్ అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూపు సమావేశం







- **పరారీలో ఉన్న నేరస్తులను పట్టుకోవడానికి, అక్రమ ఆస్తులను రికవరీ చేయడంలో బ్రిక్స్ దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలి: కార్యదర్శి రచనా షా**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**

రెండు రోజుల పాటు నిర్వహించే బ్రిక్స్ అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్ (ఏసీడబ్ల్యూజీ) సమావేశం ఈ రోజు హైదరాబాద్‌లో ప్రారంభమైంది. 2026 ఆగస్టు 4, 5 తేదీల్లో ఈ సమావేశం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆస్తుల రికవరీపై బ్రిక్స్ నిపుణుల నెట్‌వర్క్ రెండో సమావేశం కూడా జరుగుతుంది.

హైదరాబాద్‌లో జరిగిన ప్రారంభ కార్యక్రమానికి భారత ప్రభుత్వ సిబ్బంది, శిక్షణ విభాగం కార్యదర్శి రచనా షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతినిధులను ఉద్దేశించి కార్యదర్శి రచనా షా మాట్లాడారు. సుస్థిరమైన, సమ్మిళితత్వంతో కూడిన అభివృద్ధికి... అవినీతి ప్రధాన ఆటంకంగా ఉందని ఆమె అన్నారు. ఇది ఆసుపత్రులు, పాఠశాలలు, కీలకమైన మౌలిక వసతుల నుంచి పరిమిత ప్రజా వనరులను మళ్లిస్తుందని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బ తీస్తుందని ఆమె తెలిపారు.అవినీతి అనే సవాలుకు ఏ దేశమూ మినహాయింపు కాదని, ఏ దేశమూ దీనిని ఒంటరిగా ఎదుర్కోలేదని ఆమె స్పష్టం చేశారు. అక్రమ ఆర్థిక మళ్లింపులను నివారించి, ప్రజా వనరులను పరిరక్షించడానికి, అంతర్జాతీయ అవినీతి నిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి సమష్టిగా, సమన్వయంతో కూడిన, నిరంతర అంతర్జాతీయ సహకారానికి ఆమె పిలుపునిచ్చారు.సమగ్రత, జవాబుదారీతనం, అంతర్జాతీయ సహకారం, ఆవిష్కరణలను బలోపేతం చేయడం అత్యంత ముఖ్యమైనదిగా మారిన ఈ సమయంలో బ్రిక్స్ ఏసీడబ్ల్యూజీ రెండో సమావేశం జరుగుతోందని కార్యదర్శి రచనా షా తెలిపారు. సీమాంతర అవినీతిని ఎదుర్కోవడంపై తన ఉమ్మడి బాధ్యతను బ్రిక్స్ ఆచరణాత్మక సహకారంగా, స్పష్టమైన ఫలితాలుగా మార్చాలని ఆమె అన్నారు.పరారీలో ఉన్న ఆర్థిక నేరస్తుల వల్ల ఎదురవుతున్న సవాళ్ల గురించి కార్యదర్శి ప్రస్తావించారు. నేరాల నుంచి లబ్ధి పొందే వారికి ఏ దేశమూ ఆశ్రయంగా మారకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించడం వారి అప్పగింతకు సహకరించడడం, దొంగిలించిన ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవడం, నేరస్తులు, అక్రమ నిధులు సరిహద్దులు దాటి తరలిపోవడానికి అవకాశం కల్పిస్తున్న లోపాలను తొలగించడంలో బలమైన సహకారానికి ఆమె పిలుపునిచ్చారు.అవినీతి ఆరోపణలతో పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించడం, వారి అప్పగింతకు సహకరించడం కోసం ఏర్పాటు చేసిన అనధికారిక సహకార బ్రిక్స్ భాండాగారం విషయంలో సాధించిన పురోగతిని ఆమె స్వాగతించారు. అవినీతి కేసుల్లో పరారీలో ఉన్న నిందితుల విషయంలో, వారి అప్పగింతకు మద్దతు ఇవ్వడం కోసం బ్రిక్స్ దేశాల మధ్య అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన బ్రిక్స్ లా ఎన్ఫోర్స్‌మెంట్ ప్రాక్టీషనర్ల నెట్వర్క్‌పై జరుగుతున్న చర్చలను కూడా ఆమె స్వాగతించారు. నిర్దిష్టమైన ఫలితాల దిశగా కృషి చేయాలని సభ్యులను కోరారు.బ్రిక్స్ అసెట్ రికవరీ నిపుణుల నెట్‌వర్క్ కార్యకలాపాలు ప్రారంభించటాన్ని కార్యదర్శి రచనా షా స్వాగతించారు. సమాచార మార్పిడి కోసం రూపొందించిన ప్రామాణిక టెంప్లేట్, స్థానిక నోడల్ పాయింట్లు, నిపుణుల డైరెక్టరీతో కలిసి చట్టాన్ని అమలు చేసే సంస్థల మధ్య వేగవంతమైన, మరింత ప్రత్యక్షమైన, అత్యంత ప్రభావవంతమైన సహకారాన్ని సులభతరం చేస్తాయని ఆమె పేర్కొన్నారు.నివారణాత్మక అప్రమత్తత, సాంకేతికత ఆధారిత పరిపాలనకు పెద్దపీట వేస్తూ మారుతున్న అవినీతి ముప్పులను ఎదుర్కొనే పరిష్కారంలో సాంకేతికతే కీలకమని కార్యదర్శి అన్నారు. డిజిటల్ గుర్తింపు, ఎలక్ట్రానిక్ సేవలందించే విధానం, డిజిటల్ చెల్లింపులు, పారదర్శక కొనుగోలు వ్యవస్థలు వృథాను తగ్గించగలవని, అధికారుల విచక్షణాధికారాలకు కళ్లెం వేయగలవని, ప్రజా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయగలవని ఆమె పేర్కొన్నారు.దేశ జాతీయ ప్రభుత్వ కొనుగోలు పోర్టల్ అయిన గవర్నమెంట్ ఇ-మార్కెట్‌ప్లేస్ (జీఈఎం), ప్రత్యక్ష నగదు బదిలీ కార్యక్రమాలను సాంకేతికత ఆధారిత సంస్కరణలకు ఉదాహరణలుగా ఆమె చెప్పారు. పన్నుల విధింపు, ఇతర ప్రభుత్వ ప్రక్రియల్లో ముఖ రహిత, కాగిత రహిత విధానాలు.. సాంకేతికతతో కూడిన నిఘా, డేటా ఆధారిత పర్యవేక్షణ, బలమైన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలను కూడా ఆమె ప్రస్తావించారు.'నవకల్పనలు, సాంకేతికత ఆధారిత వ్యవస్థల ద్వారా నైతిక పరిపాలన' అంశంపై జరిగే సమాంతర కార్యక్రమం... విస్తరించదగిన విజిలెన్స్ పద్ధతులు, సాంకేతికత ఆధారిత పరిష్కారాలు, నివారణాత్మక పర్యవేక్షణా విధానాలపై సభ్యులు తమ అనుభవాలను పరస్పరం పంచుకోవడానికి ఒక చక్కటి అవకాశాన్ని అందిస్తుందని కార్యదర్శి తెలిపారు.

## బీహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ డిపాజిట్ గల్లంతు

బీహార్ రాష్ట్రంలో బంకీపూర్ శాసనసభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కమ్యూనిస్టు ఆర్జెడి పార్టీల ఉమ్మడి అభ్యర్థికి కనీసం డిపాజిట్ కూడా రాకుండా చిత్తుచిత్తుగా ఓడిపోతే కనీసం ఆత్మ పరిశీలన చేసుకోకుండా బిజెపి ఓటమిపై సంబరాలు చేసుకోవటం సిగ్గుచేటని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్ దుయ్యబట్టారు. బంకీ పూర్ నియోజవర్గం బిజెపి కంచుకోటని గడిచిన మూడు దశాబ్దాలుగా గెలుస్తున్న స్థానమని అలాంటి స్థానంలో అనూహ్యంగా ఓడిపోవటం బాధాకరం ఈ ఓటమిపై పార్టీ సమీక్ష చేసుకొని ప్రజల ఆకాంక్ష తగ్గట్లు పార్టీ పనిచేస్తుందని రవికిరణ్ చెప్పారు.

అయితే ఆ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ కమ్యూనిస్టు ఆర్జెడి కూటమిని ప్రజలు నమ్మకుండా వాళ్ళ డిపాజిట్ కూడా గల్లంతు చేశారంటే ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ కమ్యూనిస్టుల పరిస్థితి దినదిన గండంగా ఉన్నట్లే కదా..?? ప్రశాంత్ కిషోర్ గారి కొత్త పార్టీ గెలుపుతో భవిష్యత్తులో కాంగ్రెస్ కమ్యూనిస్టులకి కనీసం ఆ రాష్ట్రంలో ప్రతిపక్ష స్థానం కూడా కాంగ్రెస్ కమ్యూనిస్టు ఆర్జెడి కూటమికి దక్కేటట్లు లేదు. ఇంత ఘోరమైన పరిస్థితుల్లో కూడా కాంగ్రెస్ కమ్యూనిస్టులు సంబరాలు చేసుకుంటున్నారు అంటే వాళ్ళ మానసిక స్థితి ఏంటో ప్రజలకు అర్థం అవుతోందని రవికిరణ్ అన్నారు.

బిజెపి ఓటమి ప్రజాస్వామ్య గెలుపుగా అభివర్ణిస్తున్న కాంగ్రెస్ కమ్యూనిస్టులు ఇప్పటికన్నా ఈవీఎంలు, కేంద్ర ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా పనిచేస్తున్నాయని ఒప్పుకున్నట్లేనా..?? బిజెపి గెలిస్తే ఈవీఎంల మహిమ అంటూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయటం బిజెపి ఓడిపోతే ప్రజాస్వామ్య గెలుపు అంటూ సంబరాలు చేసుకోవటం కాంగ్రెస్ కమ్యూనిస్టులకి చెల్లిందని, ఇది వాళ్ళ నీచ రాజకీయాలకి నిదర్శనమని రవికిరణ్ అన్నారు.




పెద్దిరెడ్డి రవికిరణ్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఆంధ్రప్రదేశ్

## మండల స్థాయిలో 'ప్రజావాణి' కార్యక్రమం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**

ప్రజల సమస్యల పరిష్కార వ్యవస్థను మరింత పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు చేరువ చేసేందుకు 'ప్రజావాణి' కార్యక్రమాన్ని మండల స్థాయికి విస్తరిస్తూ ఉత్తర్వులు (G.O.Ms.No.4, తేదీ: 04.08.2026) జారీ చేసింది.ప్రతి వారం సోమవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (MPDO) కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుంది.

నోడల్ అధికారి: ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ (MPDO) నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు.

**అధికారుల హాజరు:**

తహసీల్దార్, ఎంపీఓ, మండల వ్యవసాయ అధికారి, ఎంఈఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి, పోలీస్ మరియు ఇతర మండల స్థాయి శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, వెంటనే చర్యలు చేపడతారు.

**డిజిటల్ నమోదు (Prajavani Portal):**

మండల స్థాయిలో వచ్చే ప్రతి ఫిర్యాదును ఏకీకృత 'ప్రజావాణి పోర్టల్'లో నమోదు చేసి, ఫిర్యాదుదారునికి గ్రీవెన్స్ ఐడీ (Grievance ID) తో కూడిన రసీదును అందిస్తారు.

ప్రాధాన్యత & సౌకర్యాలు: వికలాంగులు, వయోవృద్ధులు, గర్భిణులు మరియు బాలింతలకు అర్జీల సమర్పణలో మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

మంచినీరు, కూర్చోవడానికి సీటింగ్, హెల్ప్‌డెస్క్ వంటి ప్రాథమిక సౌకర్యాలను ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేస్తారు.

ప్రజా సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రమంత్రి శ్రీ అమిత్ షా మార్గదర్శకత్వంలో
## 2021—— 2026 మధ్య 36 దేశాల నుంచి స్వదేశానికి 274 మంది పరారీ నేరస్థుల తరలింపు

**హైదరాబాద్ పిఐబీ వెలుతురు ఆగస్టు 04:**

విదేశాలకు పారిపోయిన నేరస్థులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోంది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా మార్గదర్శకత్వంలో 2021 నుంచి 36 దేశాల నుంచి 274 మంది పరారీలో ఉన్న నేరస్థులను భారత్‌కు తిరిగి తీసుకువచ్చారు. నేరస్థులకు తగిన శిక్ష పడేలా చూసేందుకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2018లో 'పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుల చట్టాన్ని' తీసుకువచ్చారు. హోం మంత్రి శ్రీ అమిత్ షా దిశానిర్దేశంలో పరారీ నిందితులపై కఠిన చర్యలు తీసుకునేందుకు, నేరస్థులను స్వదేశానికి రప్పించే ప్రక్రియను వేగవంతం చేసేందుకు సాంకేతికత, ఇంటెలిజెన్స్ ఆధారిత సమగ్ర వ్యవస్థను భారత్ అభివృద్ధి చేసింది.2014కు ముందు దేశంలో నేరస్థుల అప్పగింత వ్యవస్థ చాలా పాతబడిపోయి బలహీనంగా ఉండేది. ఆ సమయంలో భారత్‌కు కేవలం 37 దేశాలతో మాత్రమే అప్పగింత ఒప్పందాలు ఉండేవి. ఆర్థిక నేరస్థులను శిక్షించడానికి లేదా వారి ఆస్తులను జప్తు చేయడానికి ఎటువంటి ప్రత్యేక చట్టాలూ లేవు. 2004 నుంచి 2013 మధ్య కాలంలో ఏడాదికి సగటున కేవలం నలుగురు నేరస్థులను మాత్రమే భారత్‌కు తీసుకురాగలిగారు. అంతేకాకుండా 110 అప్పగింత విజ్ఞప్తులు పెండింగ్‌లోనే ఉండిపోయాయి. దీనికి తోడు అసంపూర్ణమైన పత్రాలు, నెమ్మదిగా సాగే ప్రక్రియ అప్పగింత వ్యవస్థను క్లిష్టతరం చేశాయి. దీనివల్ల తరచూ విదేశీ కోర్టులు భారత్ అభ్యర్థనలను తోసిపుచ్చేవి. డబుల్ జియోపర్డీ (ఒకే నేరానికి రెండుసార్లు శిక్షించకపోవడం), ద్యూయల్ క్రిమినాలిటీ (రెండు దేశాల్లోనూ నేరంగా పరిణగించే చర్య) వంటి న్యాయపరమైన అడ్డంకులు కూడా ఈ ప్రక్రియను ఆలస్యం చేసేవి. హోం మంత్రిత్వ శాఖ, ఇతర విభాగాల మధ్య సరైన సమన్వయం, ఏకీకృత వ్యూహం లేకపోవడం వల్ల పరారీలో ఉన్నవారిపై సమాచారాన్ని పంచుకోవడం, వారి ఆచూకీని గుర్తించడం, రెడ్ కార్నర్ నోటీసులను జారీ చేయడం వంటివి కూడా నెమ్మదిగా సాగాయి.విదేశాలకు పారిపోయిన నేరస్థులను స్వదేశానికి రప్పించే అంశంలో గత ప్రభుత్వాలకు రాజకీయ సంకల్పం లోపించిన నేపథ్యంలో మోదీ ప్రభుత్వం పరారీ నేరస్థుల అప్పగింతను ఒక 'జాతీయ ప్రాధాన్యత'గా మార్చింది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా పరారీ నేరస్థులపై మూడు సూత్రాల వ్యూహాన్ని (ప్రపంచవ్యాప్త ఆపరేషన్లు, బలమైన సమన్వయం, చురుకైన దౌత్యం) అమలు చేస్తున్నారు. పరారీ నేరస్థుల అంశం దేశ సార్వభౌమాధికారం, ఆర్థిక స్థిరత్వం, శాంతిభద్రతలు, జాతీయ భద్రతలతో ప్రత్యక్షంగా ముడిపడి ఉందని హోం మంత్రి శ్రీ అమిత్ షా స్పష్టం చేశారు.మోదీ ప్రభుత్వం 2019లో ఎన్ఐఏ (సవరణ) చట్టం, యూఏపీఏ (సవరణ) చట్టాలను తీసుకువచ్చింది. దీని ఆధారంగా 2020 నుంచి పరారీ నేరస్థులను భారత్‌కు తీసుకువచ్చే ప్రక్రియను మిషన్ మోడ్‌లో చేపట్టారు. దీని ఫలితంగా చట్టపరమైన చర్యలు కేవలం నిషేధిత సంస్థలకు మాత్రమే పరిమితం కాకుండా తీవ్రరూపం దాల్చాయి. విదేశాల్లో తిష్టవేసిన వ్యక్తిగత ఉగ్రవాదులు, వారిని నడిపించే హ్యాండ్లర్లు, నిధులను అందించే వ్యవస్థలు, సహాయక వ్యవస్థలను కూడా ఈ పరిధిలోకి తీసుకువచ్చారు. దీంతో పరారీలో ఉన్నవారిని పట్టుకోవడం, వారి వ్యవస్థలను నిర్మూలించడంలో భారత్ సామర్థ్యం గణనీయంగా పెరిగింది.పరారీ నేరస్థులకు సంబంధించి ప్రత్యేక నిబంధనలను చేర్చుతూ మోదీ ప్రభుత్వం 2024లో మూడు కొత్త క్రిమినల్ చట్టాలను అమలులోకి తెచ్చింది. ఇందులో భాగంగా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) లోని సెక్షన్లు 355, 356 ద్వారా తొలిసారిగా నిందితుడు హాజరుకాకపోయినా విచారణ జరిపే విధానానికి అవకాశం కల్పించారు. దీనివల్ల పారిపోయిన నిందితుడు కోర్టుకు హాజరుకాకపోయినా, అతనికి వ్యతిరేకంగా విచారణ నుంచి శిక్ష ఖరారు వరకు ఉన్న సమగ్ర న్యాయ ప్రక్రియను పూర్తి చేయడానికి వీలవుతుంది.



## ఎస్ఐఆర్ ప్రక్రియలో
# పేదల ఓట్లు తొలగించొద్దు



- **ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 04:**

ఇబ్రహీంపట్నం తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్ఐఆర్ సమగ్ర ఓటర్ల సవరణస మీక్ష సమావేశం నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇబ్రహీంపట్నం ఎ మ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూఎస్ఐఆర్ ఓట్ల సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో మ రింత సీరియ స్గా తీసుకుని పనిచేయాలని నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై పార్టీ నేతలతో వరుస సమీక్షలు జరుపుతున్న ఆయన'సోమవారం రోజు ఏ'బ్లాక్ నేతలతో సమావేశం కాగా మంగళవారం బీ బ్లాక్ నాయకులతో సమీక్ష నిర్వహించారు.బీ బ్లాక్ పరిధి లోని అబ్దుల్లా పూర్ మెట్ మండలం తుర్కయం జాల్ తొర్రూర్ పెద్దఅంబర్ పేట్ కుంట్లూర్ డివిజన్లకు చెందిన బీఎల్ఏలు సూపర్ వైజర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో తొర్రూర్ లోని క్యాంపు కార్యాలయంలో ఆ యన సమావేశమయ్యారు ఎస్ఐఆర్ గడువు పొడిగింపు నేపథ్యంలో ఇప్పటివరకు చేసిన కస రత్తు ఫలితాలు క్షేత్రస్థాయి వాస్తవాలను చర్చించారు ఎస్ఐఆర్ పై పీసీసీ ప్రత్యేకంగా నియమిం చిన చైతన్యతోకలిసి ఎమ్మెల్యే ఈసందర్భంగా పలుసూచనలు చేశారు ఎట్టి పరిస్థితుల్లోనూ పే దలు బడుగు బలహీనవర్గాల ఓట్లు తొలగించకుండా అప్రమత్తంగా ఉండాలని నిర్దేశించారు పా ర్టీ ఓటర్లను కాపాడటంలో విఫలమైతే ఏహోదాలో ఉన్నవారిపైనైనా చర్యలకు పార్టీ అధిష్ఠానం హెచ్చరికలు జారీచేసిన నేపథ్యంలో ఎక్కడ కూడా నిర్లక్ష్యధోరణి ప్రదర్శించవద్దని చెప్పారు కిందిస్థాయివరకు అందరూ ఓట్లు కాపాడుకోవడంపైనే దృష్టి సారించాలని తెలిపారు ఓటర్లతో స మన్వయం చేసుకొని గడువులో గా ప్రక్రియ పారదర్శకంగా పూర్తయ్యేలా చూడాలన్నారు ఎ న్యూ మరేషన్ ఫారాలను డిజిటలైజ్ కోసం బూత్ లెవెల్ అధికారులకు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. బిఎల్ ఎలు బూతుల వారీగా సమన్వయం చేసుకొని ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు సమన్వయంతో సాగాలని సూచించారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అబ్దుల్లా పూర్ మెట్ మండలం అధ్యక్షుడు బింగి దాసు గౌడ్ బాటసింగారం వ్యవసాయ సహకారసంఘం చైర్మన్ జైపాల్ రెడ్డి ధనరాజ్ గౌడ్ డివిజన్ల అధ్య క్షులు మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రజాప్రతినిధు లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు

# నా ప్రతిష్టకు భంగం కలిగిస్తే సహించేది లేదు

- **బేతి మహేందర్ రెడ్డిపై కోర్టులో పరువు నష్టం దావా వేస్తా: బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఊగిలే సుధాకర్ పటేల్**

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 04:**

జనసేన నాయకులు, న్యాయవాది భేతి మహేందర్ రెడ్డి తనపై వ్యక్తిగత దూషణలు చేస్తూ, ప్రతిష్టకు భంగం కలిగించేలా మాట్లాడుతూ ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నారని , ఇలాంటి చర్యలు మానుకోకపోతే, బేతి మహేందర్ రెడ్డి పై పరువు నష్టం దావా కేసుతోపాటు చట్టపరమైన చర్యలు చేపడతాన ని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఊగిలే సుధాకర్ పటేల్ హెచ్చరించారు. మంగళవారం రోజున కరీంనగర్లో సుధాకర్ పటేల్ మాట్లాడుతూ "నా కమిట్‌మెంట్ గురించి హిందుత్వవాదులందరికీ తెలుసనని,. కాషాయ జెండా, కమల పువ్వు జెండా ఎత్తుకొని దశాబ్దాలుగా హిందువుల ఐక్యత కోసం పోరాడుతున్న వ్యక్తిని అని, . కార్పొరేషన్ ఎన్నికల నుంచి మహేందర్ రెడ్డి తన పై కక్ష పెంచుకుని అసత్య ప్రచారాలు చేస్తూ వ్యక్తిగతంగా దూషిస్తున్నారన్నారు. బేతి మహేందర్ రాజకీయంగా ఎదగాలి కానీ , ఇలాంటి వ్యక్తిగత చౌకబారు విమర్శలు మానుకుంటే మంచిదన్నారు. తన ప్రతిష్టకు భంగం కలిగేలా మాట్లాడిన అంశాలను ఓపిక పట్టానని, ఒకవేళ ఇకపై కూడా ఇలాగే వ్యవహరిస్తే సాక్ష్యాధారాలతో భేతి మహేందర్ రెడ్డిపై కోర్టులో పరువు నష్టం దావా వేస్తానని, చట్టపరమైన చర్యలు చేపడతానని సుధాకర్ పటేల్ స్పష్టం చేశారు.



## జక్కిడి రఘువీర్ రెడ్డి
# జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**మన్సూరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**



మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని విజయశ్రీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన భారాస పార్టీ కార్యాలయాన్ని ఎల్.బి.నగర్ శాసన సభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు ప్రారంభించారు. అనంతరం మన్సూరాబాద్ డివిజన్ యువ నాయకుడు శ్రీ జక్కిడి రఘువీర్ రెడ్డి గారి జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయనకు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి యువ నాయకులు అంకితభావంతో పనిచేస్తూ ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలను మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. యువత సేవాభావంతో ముందుకు వచ్చి పార్టీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భారాస సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు శ్రీ జక్కిడి రఘువీర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.యువతకు ఆదర్శం... నాయకత్వానికి నిదర్శనం... ప్రజాసేవలో ముందున్న యువ నాయకుడు శ్రీ జక్కిడి రఘువీర్ రెడ్డి అన్న గారికి హార్థిక జన్మదిన శుభాకాంక్షలు.ప్రజాసేవ పట్ల మీ అంకితభావం, యువతకు స్ఫూర్తినిచ్చే మీ నాయకత్వం ఎల్లప్పుడూ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.కోటి కాంతుల చిరునవ్వులతో, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలతో భగవంతుడు మీకు నిండు నూరేళ్ల ఆయుష్షు ప్రసాదించాలని మనసారా ప్రార్థిస్తున్నాము.



# దుందిగల్ ZPHS హై స్కూల్‌ను సందర్శించిన మాజీ సర్పంచ్ కావలి గణేష్

**కుత్బుల్లాపూర్ వెలుతురు ఆగస్టు 04:**

296 డివిజన్ పరిధిలోని దుందిగల్ గ్రామంలోని ZPHS హై స్కూల్ ప్రాంగణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వర్షపు నీరు నిల్వ ఉండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించేందుకు దుందిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ పాఠశాలను మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నిలిచిన నీటిని పరిశీలించి, సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాఠశాల ప్రాంగణాన్ని త్వరితగతిన శుభ్రపరచి, నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ZPHS (HM) ముత్యం గౌడ్, వాపుల శ్రీనివాస్, మంగలి కుమార్, మేకల మోహన్, దత్తాత్రేయ పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తాం

- **ఎంపీ నిధులతో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రయత్నం: వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**కూకట్ పల్లి, ఆగస్టు 4 వెలుతురు:**



కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్‌లోని సీనియర్ సిటిజన్స్ పార్క్‌ను అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు హామీ ఇచ్చారు. కేపీహెచ్‌బీ 6వ ఫేజ్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ప్రతినిధులు, వసంత్‌నగర్ డివిజన్ కోఆర్డినేటర్ గురుప్రసాద్ ఆహ్వానం మేరకు ఆయన మంగళవారం పార్కును సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో ఉన్న వాకింగ్ ట్రాక్, కూర్చునే బెంచీలు, పచ్చదనం, తాగునీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు తదితర మౌలిక వసతులను పరిశీలించిన రాజేశ్వరరావు, వృద్ధులు ప్రశాంత వాతావరణంలో ఆరోగ్యకరమైన జీవనం సాగించేలా పార్కును అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు పార్కులో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, వాటిని ఓర్పుగా విని అనంతరం ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి పనుల ప్రతిపాదనలను పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి, ఎంపీ నిధుల ద్వారా సాధ్యమైనంత త్వరగా పనులు చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి అవసరమైన ప్రతి కార్యక్రమానికి తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అలాగే సీనియర్ సిటిజన్స్ ప్రతిరోజూ యోగా, ఆరోగ్య సాధనతో పాటు ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా వారి విజ్ఞప్తి మేరకు యోగా కార్పెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ వడ్డేపల్లి రాజేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేశబత్తుల సుధ, ప్రీతం రెడ్డి, ఎం. కోటేశ్వరరావు, సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు సుబ్బరాజు, శివశంకర్ రెడ్డి, ప్రొఫెసర్ అప్పారావు, రామకృష్ణ, భానుమతి, గాయత్రి, రమణారావు, జనార్ధన్, కొండరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అల్లాపూర్‌లో అధ్వానంగా మారిన రోడ్లపై బండి రమేష్ ఆగ్రహం

- **ఈ-బ్లాక్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి.. అధికారులకు ఆదేశం..**

**కూకట్ పల్లి, ఆగస్టు 4 వెలుతురు:**

అల్లాపూర్ డివిజన్‌లో అధ్వానంగా మారిన రహదారులను వెంటనే అభివృద్ధి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన అల్లాపూర్ డివిజన్‌లోని సఫ్దర్‌నగర్ ప్రాంతంలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నాలుగు నెలల క్రితం ఇదే ప్రాంతంలో పాదయాత్ర నిర్వహించిన సమయంలో గుర్తించిన సమస్యలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని బండి రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ-బ్లాక్ రోడ్డు నిర్మాణ పనులు జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ శాఖల మధ్య సమన్వయం లోపంతో నిలిచిపోయాయని పేర్కొన్నారు. అనంతరం కూకట్‌పల్లి జోన్ జీహెచ్ఎంసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ఆయన, రోడ్డు పనులను ఇకపై ఆలస్యం చేయకుండా తక్షణమే ప్రారంభించాలని సూచించారు. పనులకు ఇప్పటికే నిధులు మంజూరైనప్పటికీ అమలు ప్రారంభం కాకపోవడం వల్ల వర్షాకాలంలో ఈ-బ్లాక్ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మంజీరా పైప్‌లైన్ పనులను సాకుగా చూపుతూ రోడ్డు నిర్మాణాన్ని నిలిపివేయడం సమంజసం కాదని, అవసరమైతే వాటర్ వర్క్స్ అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యను పరిష్కరించి వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను కోరారు. ఈ పర్యటన సందర్భంగా స్థానిక కాలనీవాసులు తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ నాయకులు వాజీద్ పాషా, అబ్దుల్లా, లక్ష్మణ్ గౌడ్, సాయి తులసి, రేష్మ, లక్షి , రాము, రాంబాబు, శంకర్, నరసింహ, నరసింహ యాదవ్, వేణు, సతీష్‌తో పాటు స్థానిక కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# ఆరుట్లలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో

- **బాలల మార్గదర్శక మరియు కుటుంబ సలహా కేంద్రం ఆహార సలహా కేంద్రం ప్రారంభించిన ఆరుట్ల గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్**

**మంచాల వెలుతురు ఆగస్టు 04:**



మంచాల మండలం ఆరుట్లగ్రామంలో డాక్టర్ దశరథ గారి ఇంటి వద్ద ప్రొఫెసర్ జయశంకర్ వ్య వసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వ ర్యంలోఏర్పాటు చేసిన.బాలల మార్గదర్శక మరియు కుటుంబ సలహా కేంద్రం మరియు ఆహార సలహా కేంద్రంలనుప్రారంభించిన ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్ ప్రొఫెసర్ జయశంకర్ తె లంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంసామాజిక శాస్త్రకళాశాలకు చెందిన గ్రామీణ అవగాహన పని అనుభవకార్యక్రమం బ్యాచ్ విద్యార్థులు ఘనంగా ప్రారంభించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశం కర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆరుట్ల గ్రామానికి వచ్చి ప్రజలకు వివిధ పనుల గురించి అవగాహన కల్పిస్తున్న విద్యార్థులకు ఆరుట్ల గ్రామపంచాయతీ పాలకమండలి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ప్రారంభోత్సవంలో తెలిపిన ముఖ్యాంశాలు 1.బాలల మార్గద ర్శక మరియు కుటుంబ సలహాకేంద్రం ద్వారా పిల్లల ప్రవర్తన చదువు ఏకాగ్రత సమస్యలకు మా ర్గదర్శకం ఏడి హెచ్ డి ఆటిజం వంటి సమస్యలపై అవగాహన కుటుంబ కలహాలు ఒత్తిడిమాన సిక సమస్యలకు కౌన్సెలింగ్ 2 ఆహారసలహా కేంద్రంద్వారా పిల్లలు గర్భిణీలు వృద్ధులకువ్యక్తిగ త ఆహార ప్రణాళిక షుగర్ బీపీ గుండె జబ్బులకు డైట్ కౌన్సెలింగ్ బరువునిర్వహణపోషకాహా రం రోగనిరోధక శక్తి పెంపుపై అవగాహ3వినియోగదారుల సలహా కేంద్రంద్వారావినియోగదారుల హక్కులు మరియు బాధ్యతల గురించి అవగాహన నాణ్యతలేని వస్తువులు అధిక ధరలపై ఫిర్యాదు చేసే విధానం వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక గురించి సమాచా రంమో సపూరిత వ్యాపారాలపై చట్టపరమైన సలహాలు గ్రామస్తుల నుండి మంచి స్పందన లభించింది ఈ కేంద్రాలద్వారా గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఉచితంగా సలహాలు మరియు మార్గదర్శకం అం దించబడతాయని నిర్వాహకులు తెలిపారు ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ స్తు లందరికీ సహకరించిన వారందరికీ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల బృందం కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమం లో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పూన్నం రాము లాలగారి మణెమ్మ గ్రామస్తులు మహమ్మద్ సద్దాం హుస్సేన్ మహమ్మద్ షాకీర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై కమిషనర్ కు వినతులు వెల్లువ

- **కల్యాణినగర్ వరద ముప్పుకు శాశ్వత పరిష్కారం కల్పించాలి: మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**

**కూకట్ పల్లి, వెలుతురు ఆగస్టు 04:**



సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన బాలానగర్ డివిజన్‌లోని రాజు కాలనీ కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజా సమస్యల సమీక్షా సమావేశంలో స్థానికులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమ ప్రాంతాల సమస్యలను ఏకరువు పెట్టారు. మూసాపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి కమిషనర్‌కు స్వాగతం పలికారు. సమావేశంలో కమిషనర్ సృజన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా వివరించాలని కోరారు. ఈ సందర్భంగా మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసిన ప్రతీసారి కల్యాణినగర్ కాలనీ తీవ్ర ముంపునకు గురవుతోందని, కాలనీ మొత్తం నీటిలో చిక్కుకుపోతున్న పరిస్థితి నెలకొంటోందని తెలిపారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపేందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చెరబండ రాజునగర్‌లోని శ్మశాన వాటిక అభివృద్ధి లేక నిర్లక్ష్యానికి గురవుతోందని, అవసరమైన మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ, రహదారులు, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో కూకట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లి లక్ష్మయ్య, మేడ్చల్ ఫిషర్‌మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్న కుమార్, కల్యాణినగర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యూసఫ్, బాలానగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డా. కిరణ్, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కవిత కాతురాయ, వివిధ కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**నాలుగు నెలల తర్వాత మళ్లీ వస్తా: కమిషనర్ సృజన**

సమావేశం అనంతరం కమిషనర్ సృజన మాట్లాడుతూ ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను నమోదు చేస్తున్నామని, సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తన పరిధిలోని ప్రతి డివిజన్‌ను ప్రత్యక్షంగా సందర్శించి స్థానిక సమస్యలను తెలుసుకునేందుకే ఈ సమీక్షా సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన సమస్యలను కేవలం నమోదు చేయడానికే పరిమితం కాకుండా, వాటి పరిష్కార పురోగతిని తెలియజేసేందుకు నాలుగు నుంచి ఐదు నెలల వ్యవధిలో మళ్లీ సంబంధిత ప్రాంతాలను సందర్శిస్తానని స్పష్టం చేశారు.

# మునుగోడు ఆసుపత్రుల అభివృద్ధిపై మంత్రి దామోదర్‌తో రాజ్‌గోపాల్ రెడ్డి భేటీ

- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారిని సెక్రటేరియట్ లోని ఆయన చాంబర్లో కలిసి మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిపై చర్చించిన మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి
- సానుకూలంగా స్పందించి ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి హామీ ఇచ్చిన మంత్రి దామోదర రాజనర్సింహ
- వారం రోజుల్లో మునుగోడు నియోజక వర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి సంబంధించి న నివేదిక ఇవ్వాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఉన్నత అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా సబ్ సెంటర్లు పీహెచ్సీలు సిహెచ్సిలు ఏరియా ఆసుపత్రులను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి అవసరమయ్యే మౌలిక సదుపాయాలు, సిబ్బంది, సాంకేతిక పరికరాలు, కావలసిన నిధులకు సంబంధించిన వివరాలతో పాటు చేయాల్సిన అభివృద్ధి పై ఈరోజు హైదరాబాదులోని సెక్రటేరియట్లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు... ఈ సమావేశంలో మునుగోడు, నాంపల్లి, పిహెచ్సిల



ఆధునీకరణతోపాటు 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడం, మర్రిగూడ సిహెచ్సి ని 30 పడకల నుండి 50 పడకలకు పెంచడం సిబ్బంది నియామకం సాంకేతిక పరికరాల కల్పన పోస్టుమార్టం ఎగ్జామిన్ రూమ్,, చండూరు రెవిన్యూ కేంద్రంలో వంద పడకలతో ఏరియా ఆసుపత్రి మంజూరు నిర్మాణం, గట్టుపల్ పిహెచ్సికి సిబ్బంది నియామకం సాంకేతిక పరికరాల కల్పన,,జాతీయ రహదారి 65 పై ప్రమాదాలు జరిగినప్పుడు గోల్డెన్ హావర్లో హైదరాబాదు తీసుకెళ్లలేకపోతున్నారని ఈలోపే చాలామంది మరణిస్తున్నారని.. చౌటుప్పల్ ప్రాంతంలో అత్యవసర చికిత్స కోసం ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు,, ట్రామా కేర్ సెంటర్ తో పాటు చౌటుప్పల్లో వంద పడకల ఏరియా ఆసుపత్రి ఆధునీకరణ సాంకేతిక పరికరాల కల్పన తో అభివృద్ధి చేయాలని కోరారు... ప్రస్తుతం గ్రామాలలో నిర్మించే ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాల బడ్జెట్ మారుతున్న పరిస్థితులు, పెరుగుతున్న ధరలు, అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సరిపోవడం లేదని సబ్ సెంటర్లతో పాటు పిహెచ్సిలు సిహెచ్సీ లు, ఏరియా ఆసుపత్రుల బడ్జెట్ పెంపు విషయం పై కూడా చర్చించారు.. గౌరవ ఎమ్మెల్యే గారు ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి చేయాలనీ చెప్పిన విషయాలన్నింటిని మంత్రి దామోదర రాజనర్సింహ గారు నోట్ చేసుకొని మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధికి హామీ ఇచ్చారు.. వెంటనే వారం రోజుల్లో



మునుగోడు నియోజకవర్గ ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి సంబంధించిన నివేదిక తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు... చౌటుప్పల్ ఏరియా హాస్పిటల్ నిర్మాణ పనులను ఈ నెల చివరికల్లా పూర్తి చేయాలని, సెప్టెంబర్‌లో హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు...మునుగోడు నియోజకవర్గంలోని ప్రభుత్వ హాస్పిటళ్ల అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్షించారు.చౌటుప్పల్‌లో మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్,,ట్రామా కేర్ సెంటర్లను అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. నియోజకవర్గంలోని హాస్పిటళ్లు అన్నింటినీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గారి తో పాటు ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డాక్టర్ క్రిస్టినా, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ వాణి, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ రవిందర్ నాయక్, నల్గొండ జిల్లా డీఎంహెచ్, డాక్టర్ రాహుల్,డి సి హెచ్ మాత్రు నాయక్, యాదాద్రి భువనగిరి జిల్లా డి ఎం హెచ్ ఓ మనోహర్, డి సి హెచ్ సూర్య శ్రీ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 04:**

మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించి రోగులకు అందుతున్న సేవలు గురించి తెలుసుకొని ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో ఉంటలేరని ప్రతిరోజు నలుగురు డాక్టర్లు ఉండాలి. కానీ ఒక్క డాక్టర్ మాత్రమే విధుల్లో ఉండడం జరిగింది. ఉదయం ఓపీ సమయంలో మాత్రమే నాలుగు గంటలు ఉండి తర్వాత వారి యొక్క ప్రైవేట్ క్లినిక్ లకు వెళ్లి వైద్యం చేస్తున్నారు. దానివల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందక వచ్చిన రోగులను నల్గొండ హైదరాబాద్ ఆసుపత్రికి పంపించడం జరుగుతుంది. పాము కరిసిన కుక్క కరిసిన గర్భిణీ స్త్రీలను కూడా మందులు లేవని సరైన సదుపాయాలు లేవని నల్గొండ హైదరాబాద్ ఆసుపత్రికి పంపి ఇవ్వడం జరుగుతుంది. గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల వసతులు కల్పించి డాక్టర్లను ఉంచి గర్భిణీ స్త్రీలకు ఇక్కడే డెలివరీలు చేసి కెసిఆర్ కిట్ ఇచ్చి న్యూట్రిషన్ కిట్టు వారికి ప్రభుత్వం నుంచి13000 ఆర్థిక సాయం చేసి వారి ఇంటి దగ్గరకు తీసుకెళ్లి దించి వేయడం జరిగేది. గత ప్రభుత్వంలో 11 కోట్లతో ఆసుపత్రి నూతన భవనమునకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ ప్రభుత్వము వచ్చి 33 నెలలైనా ఇప్పటి వరకు ఆస్పత్రి మీద ప్రజల మీద ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టి పెట్టడం లేదు. పాము కరిసిన కుక్క కరిసిన గర్భిణీ స్త్రీలను కూడా మందులు లేవని సరైన సదుపాయాలు లేవని నల్గొండ హైదరాబాద్ ఆసుపత్రికి పంపి ఇవ్వడం జరుగుతుంది. గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల వసతులు కల్పించి డాక్టర్లను ఉంచి గర్భిణీ స్త్రీలకు ఇక్కడే డెలివరీలు చేసి కెసిఆర్ కిట్ ఇచ్చి న్యూట్రిషన్ కిట్టు వారికి ప్రభుత్వం నుంచి13000 ఆర్థిక సాయం చేసి వారి ఇంటి





దగ్గరకు తీసుకెళ్లి దించి వేయడం జరిగేది. ఈ మధ్యనే ఈ జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రామన్నపేటకు వచ్చి మూడు నెలల్లో ఆసుపత్రి భవనాలను పూర్తిచేసి ఆ ఫోటోలను హరీష్ రావుకు పంపిస్తానని చెప్పడం జరిగింది. చెప్పిన మాటలకు ఇప్పటికే ఒక నెల పూర్తయింది. ఇచ్చిన మాట ప్రకారం ఇంకో రెండు నెలల్లో ఆసుపత్రి భవనాలు పూర్తిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సాయం అందించాలని మంత్రి ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్, కోనూరు సాయికుమార్, పులిపలుపుల వీరస్వామి మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి ఆమీర్ జిల్లా నాయకులు ఎస్కే చాంద్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు బత్తుల వెంకన్న, బొడ్డు అలయ్య, గుండాల రాంబాబు, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి, కర్రె శీను, ఎండి ఆరిఫ్, పోషబోయిన భద్రయ్య, యాదగిరి కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉంద్రాతి వెంకన్న పార్థివదేహానికి చిరుమర్తి లింగయ్య నివాళి

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 04:**

మండలం మునిపంపుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉంద్రాతి వెంకన్న మృతదేవానికి నివాళులర్పించి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం సర్పంచులు గర్దాస్ విక్రమ్, కోనూరు సాయికుమార్ మాజీ ఎంపీటీసీలు గాదె పారిజాత ఎండి ఆమీర్ మాజీ సర్పంచ్ దోగ్గిపర్తి జానకి రాములు గ్రామ శాఖ అధ్యక్షుడు మామిళ్ళ అశోక్ ఉప సర్పంచ్ తాళ్ల క్రాంతి కుమార్ వార్డు



మెంబర్లు మేకల రాములు, కోనూరు లక్ష్మమ్మ నాయకులు మామిడి పండు రెడ్డి, ఆవుల శ్రీధర్, తాళ్ల వెంకటేశం, ఎడవల్లి నరసింహ, కోనూరు మల్లేశం, మేడి సిద్ధూ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పాముకాటుతో మృతి చెందిన నిర్మాణ కార్మికుడి కుటుంబానికి తక్షణ సాయం చేయాలి

- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే సోములు

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 04:**

మండలం మునిపంపుల గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఉంద్రాతి వెంకన్న పని ప్రదేశంలో పాముకాటుకు గురై దురదృష్టవశాత్తు మృతి చెందడం అత్యంత బాధాకరమని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే సోములు అన్నారు.మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘం రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మునిపంపుల గ్రామంలో వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా గొరిగే సోములు మాట్లాడుతూ, భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి ఉపాధి పొందుతున్నారని, ఇటువంటి ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ శాఖ ద్వారా అందాల్సిన ప్రమాద బీమా, సంక్షేమ పథకాల ప్రయోజనాలు, ఎక్స్‌గ్రేషియా మరియు ఇతర అన్ని ఆర్థిక సహాయాలను ఆలస్యం లేకుండా మంజూరు చేసి, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్మికుల భద్రత కోసం పని ప్రదేశాల్లో యజమానులు తగిన రక్షణ చర్యలు చేపట్టేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వంగాల మారయ్య, బుడ్డ ప్రసాద్, నాయకులు బూడిద ముత్యాలు, బూడిద నర్సింహా,గాదె గౌరీ శంకర్,జిట్ట వెంకన్న, బూడిద స్వామి, గట్టు మోహన్,మాస్కు వెంకన్న, గట్టు నగేష్ కార్మికులు, గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## మోత్కూరు మండల ఫోటోగ్రాఫర్ల నూతన కమిటీ ఎన్నిక



**మోత్కూర్, ఆగష్టు 04,వెలుతురు :**

మోత్కూర్ మండలంలోని ఫోటోగ్రఫీ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా కోమటి జనార్ధన్ ఉపాధ్యక్షులుగా ఎండి అస్లం, ప్రధాన కార్యదర్శిగా అమరవతి వెంకన్న,కోశాధికారిగా సాజిద్ ,ఫోటో గ్రఫి భరోసా మెంబర్ ఉప్పల రాజశేఖర్ లు ఎన్నికయ్యారు.

కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గుండు శ్రీను, చీమల వీరస్వామి, చేపూరి అనిల్, జిక్కి, పెండం మహేష్, పుల్కారపు వేణు, ఎడ్ల ప్రవీణ్, ఎడ్ల శ్రీకాంత్, పందుల ప్రవీణ్, గుండు మహేష్, తండ్రాల మహేష్,గనగాని రాజేష్, గండు భాస్కర్, పెద్ది సాయి వికాస్, పురుగుల గణేష్, జట్టంగి ప్రవీణ్, బూడిద మహేష్, కూరెళ్ళ రమేష్, కూరెళ్ళ రాజశేఖర్ , కూరెళ్ళ విష్ణు పాల్గొన్నారు. నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## సింగపురం'లో తీరని వైకుంఠధామం లోటు

- ప్రజాప్రతినిధులపై వార్డు ప్రజల ఆగ్రహం!
- ఎన్నికల్లో ఓట్లకు నోట్లు ఇస్తారు.. మౌలిక వసతులు ఎందుకు మరిచిపోతారు?
- మారుమూల గ్రామాల్లో ఉన్నాయి.. మున్సిపాలిటీ వార్డులో ఎందుకు లేవు?
- స్థానిక ఎమ్మెల్యే, నాయకులను నిలదీస్తున్న మున్సిపల్ ప్రజలు.

**శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 4 :**

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ హయాంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైకుంఠధామాల నిర్మాణం దాదాపు అన్ని మారుమూల గ్రామాల్లో పూర్తయింది. కానీ, మహానగరానికి కూత వేటు దూరంలో ఉన్న శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగపురం వార్డులో మాత్రం ఇప్పటివరకు వైకుంఠధామం ఏర్పాటు కాకపోవడం శోచనీయం. దీనిపై స్థానిక వార్డు ప్రజలు, గ్రామస్తులు ప్రజాప్రతినిధులు మరియు నాయకుల తీరుపై తీవ్ర అసహనం, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఎన్నికల ఆర్భాటాలు.. ప్రజా అవసరాల నిర్లక్ష్యం**

ఎన్నికల సమయం రాగానే ఓటర్లను ఆకర్షించడానికి డబ్బు, మద్యం ప్రవాహానికి పెద్దపీట వేసే నాయకులు.. ప్రజల కనీస అవసరాలైన మౌలిక వసతులను కల్పించడంలో ఎందుకు విఫలమవుతున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తమ పదవులు, హోదాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టే నాయకులకు, ప్రజల అత్యంత ముఖ్యమైన అవసరాలు తీర్చడానికి చేతులు రావడం లేదని మండిపడుతున్నారు.

**మున్సిపాలిటీ అయినా మారని రాత**

శంకర్ పల్లి గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీగా రూపాంతరం చెంది ఇన్నేళ్లు గడుస్తున్నా, సింగపురం వార్డులో వైకుంఠధామం లేకపోవడం ఇక్కడి పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు నిర్వహించడానికి సరైన స్థలం, వసతులు లేక సదరు కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో ఈ సమస్య మరింత జటిలంగా మారుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆదర్శ



మున్సిపాలిటీ అంటే ఇదేనా?శంకర్ పల్లిని "ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం" అని గొప్పలు చెప్పుకునే స్థానిక ఎమ్మెల్యే , నాయకులకు, సింగపురం వార్డులో కనిపిస్తున్న ఈ వైకుంఠధామం లోటు కనపడటం లేదా అని ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి, సింగపురం వార్డులో వైకుంఠధామం ఏర్పాటు చేయాలని, స్థానిక ప్రజల ఇబ్బందులను తొలిగించాలని వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో భవిష్యత్తు లో ప్రజాప్రతినిధులను వార్డులోకి రానివ్వబోమని హెచ్చరిస్తున్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో

**నూతనకల్ ఆగస్టు 3 (వెలుతురు):**

మండల పరిధిలోని టీక్య తండా గ్రామపంచాయతీ లో మంగళవారం ఎంపీడీవో సునీత ఆకస్మికంగా పర్యటించారు. అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి రికార్డులు, పిల్లల పౌష్టికాహార నిల్వలను పరిశీలించి మెనూ ప్రకారం పిల్లలకు గర్భిణీ తల్లులకు సరియైన పౌష్టికాహారం అందించాలని అన్నారు ఎంపీపీఎస్ టీక్యా తండా పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు అనంతరం గ్రామపంచాయతీ నర్సరీని పరిశీలించి మొక్కలను వన



మహోత్సవంలో భాగంగా విరివిగా చెట్లు నాటించాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, పాల్గొన్నారు.

## కామ్రేడ్ సంతోష్ మరణం దురదృష్టం

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 04 (వెలుతురు):**

సిపిఐ గుబురుగుట్ట శాఖ సహాయ కార్యదర్శి యువజన నాయకుడు అనారోగ్యంతో మృతి చెందిన కామ్రేడ్ సంతోష్ మృతదేహానికి పూలమాలలు వేసి సిపిఐ నాయకులు నివాళులు అర్పించారు. పార్టీ నిర్వహించిన అనేక కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కృషి చేసి పార్టీ విధేయుడిగా పని చేసిన ఒక యువకుడ్ని కోల్పోవడం పార్టీకి తీరని నష్టమని సిపిఐ నాయకులన్నారు. వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేస్తున్నామని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో



వారి కుటుంబానికి అండగా ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసుఫ్, జిల్లా కార్యదర్శి ఉమామహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యేసు రత్నం, మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శులు రాములు, హరినాథ్ రావు, ప్రజా నాట్యమండలి గౌరవాధ్యక్షులు ప్రవీణ్ అధ్యక్షులు బాబు, శాఖ కార్యదర్శులు కొండయ్య, వెంకటేష్, సిపిఐ నాయకులు ఇమామ్, యాదగిరి, వెంకటేష్, అరవింద్, శ్రీకాంత్, జంబు తదితరులు పాల్గొన్నారు.

# 22వ వార్డులో మురికి కాలువ నిర్మాణానికి శ్రీకారం

- మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం....
- మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్...

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 04:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో ఎన్నో రోజులుగా నెలకొన్న మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా మురికి కాలువ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ ప్రారంభించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, నాయకులు, కాలనీవాసుల సమక్షంలో సిమెంట్ కాంక్రీట్ పోసి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా చైర్మన్ మహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ. . వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మురుగు నీటి నిల్వ కారణంగా పారిశుద్ధ్య సమస్యలతో పాటు దోమల వ్యాప్తి, అంటువ్యాధుల ప్రమాదం పెరుగుతోందన్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన మురికి కాలువ నిర్మాణ పనులు చేపట్టినట్లు చెప్పారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే మున్సిపల్ పాలకవర్గం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, మురికి కాలువలు, తాగునీరు, వీధి దీపాల వంటి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.అలాగే ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా చేసి మున్సిపల్ చెత్త వాహనాల్లోనే వేయాలని సూచించారు.మురుగు నీటి సమస్యకు పరిష్కారం లభించనుండటంపై స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన



మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్, ఏఈ ఖాజా, వార్డు కౌన్సిలర్ జమీలుద్దీన్, కౌన్సిలర్లు జహంగీర్, అక్రమ్, నాయకులు బర్కత్, ముఖీమ్, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 04:**

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ వివిధ డివిజన్లలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ తెలిపారు.నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 59వ డివిజన్‌లో రూ.10 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.అనంతరం 60వ డివిజన్‌లో రూ.10 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయిన అనంతరం స్థానిక కాలనీల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.నగరంలోని ప్రతి



డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని, అభివృద్ధి పనులను నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మేయర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు గారు, కార్పొరేటర్లు మజీద్ హుస్సేన్, నసీం సుల్తానా ఇబ్రహీం, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# ఆచార్య బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 04:**

కరీంనగర్ నగరంలోని 38వ డివిజన్ పరిధిలోని కేవీస్ గార్డెన్‌లో ఆచార్య బాలకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని భారత స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగ సమితి, యువభారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం యోగ సాధకులకు ఔషధ మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రకృతి పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానానికి ఔషధ మొక్కలు, యోగాభ్యాసం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవసాని సరస్వతి సత్యనారాయణ, కార్పొరేటర్లు మాసం గణేష్, తాటి ప్రభావతి, యోగ నిర్వాహకులు ముత్యాల రమేష్, యోగ కమిటీ సభ్యులు, వాకర్స్ పాల్గొన్నారు.





# సింగపూర్ ప్రాథమిక పాఠశాలను ముంచెత్తిన వర్షపు నీరు

- పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్

**శంకర్ పల్లి, వెలుతురు పల్లి, ఆగస్టు 4 :**

మున్సిపాలిటీ పరిధిలోని సింగపూర్ ప్రాథమిక పాఠశాల ఆవరణను శంకర్ పల్లి మున్సిపల్ చైర్మన్ సాగర్ల తాటి ప్రవీణ్ కుమార్ మంగళవారం స్థానిక కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. సోమవారం రాత్రి శంకర్ పల్లి పరిసర ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షానికి సింగపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణమంతా జలమయమైంది. మోకాళ్ళ లోతు నీరు చేరడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లారు.ఈ సందర్భంగా చైర్మన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. పాఠశాల ఆవరణలో నీరు నిలిచిపోవడం వల్ల విద్యార్థుల చదువులకు ఇబ్బంది కలగడమే కాకుండా, దోమలు వ్యాపించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. పాఠశాల పరిసరాల నుండి వర్షపు నీరు త్వరగా బయటకు వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను క్లియర్ చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి సమస్య తలెత్తకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అత్యవసరంగా నిలిచిన నీటిని మోటార్ల ద్వారా తోడేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు రాజండ్ల వసంత మహేందర్ రెడ్డి, ఆనంద్, అశోక్, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రముఖులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది: రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 04 (వెలుతురు) :**

అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్ గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ షణ్ముఖ పీఠం సుబ్రమణ్య స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో స్వయంగా భక్తులందరికీ ఆయన వడ్డించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి నిరంతరం ఉంటుందన్నారు. ప్రజలు భక్తితో పాటు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రవి పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 04 (వెలుతురు) :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు షాపూర్‌నగర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వివరించారు. ఈసందర్భంగా కాలనీల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం తదితర మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన వినతిపత్రాలను ఆయనకు అందజేశారు. పలువురు తమ కుటుంబ శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందించి, కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వానించారు. ప్రజలు వివరించిన సమస్యలను మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. అత్యవసరమైన కొన్ని సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోగా, మిగిలిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం నా బాధ్యత. ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# మహిళల భద్రతపై విద్యార్థినులకు అవగాహన

- చట్టాలు, రక్షణ చర్యలపై వివరించిన నారీ శక్తి అధ్యక్షురాలు జ్యోతి పండాల్

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 04:**

మహిళల భద్రతపై విద్యార్థినులకు అవగాహన కల్పించేందుకు జహీరాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నారీ శక్తి సంస్థ అధ్యక్షురాలు జ్యోతి పండాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జ్యోతి పండాల్ మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినులు తమ భద్రత విషయంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలకు ఎదురయ్యే సమస్యలు, ప్రమాదకర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తమను తాము ఎలా రక్షించుకోవాలనే అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.అలాగే మహిళల రక్షణ కోసం అమలులో ఉన్న వివిధ చట్టాలు, మహిళలకు కల్పిస్తున్న హక్కులు, రక్షణ చర్యల గురించి వివరించారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నారీ శక్తి సంస్థ అధ్యక్షురాలు జ్యోతి పండాల్‌తో పాటు గవర్నమెంట్ జూనియర్ కాలేజీకి చెందిన వివిధ తరగతుల విద్యార్థినులు ఆసక్తిగా పాల్గొన్నారు.





# వరద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మేయర్ శ్రీనివాస్



- వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించిన నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 04:**

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 26వ డివిజన్ సుభాష్ నగర్ ప్రాంతంలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి వరద నీరు ఓ ఇంటిలోకి చేరిన విషయం తెలుసుకున్న నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ గారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు.మున్సిపల్ సిబ్బందితో కలిసి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన మేయర్, ఇంటిలోకి చేరిన వరద నీటిని ఎత్తిపోసే పనులను స్వయంగా పర్యవేక్షించారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ రాజ మనోహర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవో ఉమాదేవికి సర్పంచ్ ప్రియాంక రాజేందర్ సన్మానం



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 04:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ఉమాదేవిని గురుజువాడ గ్రామ సర్పంచ్ ప్రియాంక రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించాలని సర్పంచ్ ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో ఉమాదేవి విజయవంతంగా రాణించాలని శుభాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటరెడ్డి, సూపరింటెండెంట్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణే ధ్యేయం



- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో సింగరేణి భవిష్యత్తుకు భరోసా
- నైని, తాడిచెర్ల-2, పీకేఓసీ-2 గనుల ద్వారా సింగరేణికి రూ. 1.95 లక్షల కోట్ల ఆదాయం!
- తెలంగాణ ప్రభుత్వానికి రూ. 48,000 కోట్ల రెవెన్యూ.
- దాదాపు 6,500 మందికి కొత్త ఉద్యోగాలు, 70 వేల మంది కార్మికుల ఉద్యోగ భద్రతకు గ్యారెంటీ.
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు.
- వనపర్తి జిల్లా ఇన్‌ఛార్జ్ బొక్కా బాల్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**

సింగరేణి కార్మికుల సంక్షేమం, సంస్థ పురోగతి కోసం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారు మరోసారి తమ చిత్తశుద్ధిని చాటుకున్నారని భాజపా నాయకులు కొనియాడారు. వేలం పాట జాబితాలో ఉన్నప్పటికీ, పీకేఓసీ–2 (PKOC–2) బొగ్గు గనిని ప్రత్యేక చొరవతో సింగరేణి సంస్థకే దక్కేలా చేయడంలో కిషన్ రెడ్డి గారు కీలక పాత్ర పోషించారని తెలిపారు.మంగళవారం రోజున భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ రఘునాథ్ రావు గారు, వనపర్తి జిల్లా ఇన్‌ఛార్జ్ బొక్కా బాల్ రెడ్డి గారు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముకేష్ గౌడ్ గారు, నాయకులు తిరుపతి రెడ్డి గారు, అభిషేక్ గారు మరియు పార్టీ అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

**విలేకరుల సమావేశంలోని ముఖ్యాంశాలు:**

ఉద్యోగాల విప్లవం: నైని, తాడిచెర్ల–2, పీకేఓసీ–2 ఈ మూడు ప్రధాన బొగ్గు గనుల పునరుద్ధరణ మరియు నిర్వహణ ద్వారా రాష్ట్రంలో దాదాపు 6,500 కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. విద్యుత్ భద్రత: 860 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల ఉత్పత్తితో రాబోయే 30 నుంచి 40 ఏళ్ల పాటు తెలంగాణ రాష్ట్రానికి కావాల్సిన విద్యుత్ అవసరాలు ఎలాంటి ఆటంకం లేకుండా తీరుతాయి. సంస్థకు భారీ ఆదాయం: ఈ మూడు గనుల ద్వారా సింగరేణి సంస్థకు రూ. 1,95,000 కోట్ల భారీ ఆదాయం రానుంది. రాష్ట్ర ఖజానాకు భరోసా: ఆర్థిక సంక్షోభంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రాయల్టీ మరియు పన్నుల రూపంలో రూ. 48,000 కోట్ల రెవెన్యూ లభిస్తుంది. కార్మికులకు అండగా కేంద్రం: తెలంగాణలోని 70 వేల మంది సింగరేణి కార్మికుల ఉద్యోగ భద్రతకు భరోసా ఇస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమైనదని, అందుకుగానూ కార్మిక లోకం తరపున కేంద్ర ప్రభుత్వానికి, మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.సింగరేణి సంస్థను పరిరక్షించడంలోనూ, కార్మికుల హక్కులను కాపాడటంలోనూ నరేంద్ర మోదీ గారి నాయత్వంలోని కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు ఎల్లప్పుడూ ముందుంటారనడానికి ఈ నిర్ణయమే ప్రత్యక్ష నిదర్శనం."

## రమదేవి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు యోగ పోటీల జాతీయ స్థాయికి ఎంపిక

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**

హైదరాబాద్‌లోని NASR School వేదికగా నిర్వహించిన CISCE రీజినల్ యోగా టోర్నమెంట్లో రమదేవి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పోలగోని గౌతమ్ గౌడ్ మరియు దేవరశెట్టి సాయి హర్షిత్ అద్భుత ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో స్వర్ణ పతకాలు సాధించి జాతీయ స్థాయి యోగ పోటీలకు అర్హత సాధించారు. U/17 ట్రెడిషనల్ ఇండివిడ్యువల్ యోగాసన విభాగంలో పోలగోని గౌతమ్ గౌడ్ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోగా, U/17 ఆర్టిస్టిక్ ఇండివిడ్యువల్ యోగాసన విభాగంలో దేవరశెట్టి సాయి హర్షిత్ స్వర్ణ పతకాన్ని సాధించారు. అదేవిధంగా U/17 ఆర్టిస్టిక్ పెయిర్ యోగాసన విభాగంలో గౌతమ్ గౌడ్, సాయి హర్షిత్ జోడీగా పాల్గొని మరో స్వర్ణ పతకాన్ని గెలుచుకుని జాతీయ స్థాయి పోటీలకు



ఎంపికయ్యారు. వీరిద్దరూ మోక్షాస్ యోగా అకాడమీ లో శ్రీ నరేష్ గారి శిక్షణలో క్రమశిక్షణతో సాధన చేస్తూ ఈ ఘన విజయాన్ని అందుకున్నారు. వారి ప్రతిభకు గుర్తింపుగా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభించడం పాఠశాల, అకాడమీకి గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా విజేతలు పోలగోని గౌతమ్ గౌడ్, దేవరశెట్టి సాయి హర్షిత్, వారి కోచ్ శ్రీ నరేష్ గారు, రమదేవి పబ్లిక్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను పలువురు అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా వీరిద్దరూ




అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని స్వర్ణ పతకాలు సాధించి రమదేవి పబ్లిక్ స్కూల్, తెలంగాణ రాష్ట్రం, దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని అందరూ ఆకాంక్షించారు.



## మదం శంకర్ దశదినకర్మకు బీఆర్ఆర్ ఫౌండేషన్ బియ్యం పంపిణీ

**మంచాల వెలుతురు ఆగస్టు 04:**

మంచాల మండలం చాంద్ ఖాన్ గూడ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినమదం శంకర్ కుటుంబాన్నిపరామర్శించిన ఫౌండేషన్ సభ్యులు బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి ఆదేశాల మేరకు శంకర్ దశదినకర్మ కార్యక్రమానికి బియ్యం పంపిణీ చేసిన బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు పూన్నం రాము బకున చంద్రకాంత్ ఈసందర్భంగా మాట్లాడుతూ పేదప్రజ లకు పెద్దదిక్కుగా సామాన్యులకు బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి గారు సభ్యులు అండగాఉంటారని అన్నారు అలాగే పిల్లల పైచదువుల కోసం బిఆర్ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని అన్నారు ఈకార్యక్రమంలో ఫౌండేషన్ బిఆర్ఎస్



సభ్యులు అశ్వల బాలరాజు మహమ్మద్ సద్దాం బర్మాల వెంకటేష్ మహమ్మద్ షాకీర్ బాహుబలి శివ వంశి శ్రీశైలం మాలగా లింగం గ్రామస్తులు గంటఆనంద్ మాదంవెంకటేష్ యాదగిరి పాల్గొనడం జరిగింది.

# జైస్వాల్ వాడ లో మంచినీటి సమస్యను పరిష్కరించిన డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**

మంగళవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లోని జైస్వాల్ వాడ లో మంచినీటి సమస్య ఉందని స్థానికులు చెప్పడంతో మంగళవారం రోజున మహాత్మాగా డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ జలమండలి మేనేజర్ మరియు లైన్మెన్ బాబాను తీసుకెళ్లి అక్కడ సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడ నూతనంగా వేసిన వాల్వ్ ఎలా పనిచేస్తుందో చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జైపాల్, అనీష్, శేఖర్, శ్రీహరి మరియు స్థానికులు పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్ సర్కిల్ ఆఫీస్‌లో ఎస్.ఐ.ఆర్ పై సమీక్షా సమావేశం

**పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్‌రెడ్డి**

**బండ్లగూడ జాగీర్ వెలుతురు ఆగస్టు 04:**

రాజేంద్రనగర్ 51–అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కిస్మత్‌పూర్, బండ్లగూడ జాగీర్‌లో ఉన్న రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయ మీటింగ్ హాల్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) కార్యక్రమంలో భాగంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ERO మరియు జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి గారు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ఏఈఆర్‌ఓలు (AEROs) మరియు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని ఓటర్ల జాబితా సవరణలు, కొత్త ఓటర్ల నమోదు మరియు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ... "ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి మనకు ఆగస్టు 10 వరకు గడువు ఇవ్వడం జరిగింది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఇంకా మ్యాపింగ్ ప్రక్రియ పూర్తికాలేదు. అలాగే ఎన్యుమరేషన్ ఫారాలు



తీసుకున్న వారు వాటిని ఇంకా పూర్తిగా నింపి ఇవ్వలేదు. ఈ ప్రక్రియ వేగవంతం కావడానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు చొరవ చూపాలి. ఫారాలు అన్నీ పూర్తి చేసి తిరిగి వచ్చేలా, అలాగే మ్యాపింగ్ కూడా శరవేగంగా పూర్తయ్యేలా అధికారులు మరియు పార్టీ నాయకులు సమన్వయంతో కృషి చేయాలి" అని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) తరపున నాయకులు బొక్క బాల్‌రెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి, మహేష్ యాదవ్, శేఖర్ మరియు ఇతర బిజెపి కార్యకర్తలు పాల్గొని, ఓటర్ల జాబితా సమగ్రత మరియు పారదర్శకతపై తమ సలహాలు, సూచనలను అధికారులకు అందించారు.

# రాష్ట్రాలు వేరైనా.. గౌడన్నల ఐక్యత ఒక్కటే

- ఆపదలో ఉన్న గీత కార్మికుల కుటుంబాలకు గీతబంధు సేవా ట్రస్ట్ అండ
- సీఐ బుర్ర సురేష్ గౌడ్ చొరవతో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం
- రెండు కుటుంబాలకు రూ.20 వేల చొప్పున చేయూతనిచ్చిన గీతబంధు సేవా ట్రస్ట్

**కేసముద్రం వెలుతురు ఆగస్టు 04:**

గీత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రాలకతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆపదలో ఉన్న గీత కార్మికుల కుటుంబాలకు అండగా నిలుస్తున్న గీతబంధు సేవా ట్రస్ట్, ఆంధ్రప్రదేశ్ మానవతా దృక్పథంతో కేసముద్రం ప్రాంతంలోని ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించింది.కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన మల్లేశం ఇటీవల తాడిచెట్టుపై గీత వృత్తి నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారిపడి అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే విలేజ్ కేసముద్రంకు చెందిన ఉట్కూరి శ్రీనివాస్ తాడిచెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన కాళ్లు, చేతులు, నడుముకు తీవ్ర గాయాలు కావడంతో సుమారు పది రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం మృతి చెందారు. దీంతో రెండు కుటుంబాలు తీవ్ర విషాదంలో, ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నాయి.

**సీఐ బుర్ర సురేష్ గౌడ్ చొరవతో బాధిత కుటుంబాలకు చేయూత**

బాధిత కుటుంబాల పరిస్థితిని తెలుసుకున్న ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సీఐ బుర్ర సురేష్ గౌడ్ ఈ విషయాన్ని గీతబంధు సేవా ట్రస్ట్ ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చొరవతో స్పందించిన ట్రస్ట్ ప్రతినిధులు కేసముద్రానికి చేరుకుని రెండు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.20,000 చొప్పున ఆర్థిక సహాయం అందించారు. గౌడ సంఘం సభ్యులు సీఐ బుర్ర సురేష్ గౌడ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గీత కార్మికుల కుటుంబాల పరిస్థితిని తెలుసుకుని, వారి కష్టాలను గీతబంధు సేవా ట్రస్ట్ దృష్టికి తీసుకెళ్లి ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందేలా చొరవ చూపడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఏ రాష్ట్రంలో గీతన్నకు ఆపద వచ్చినా అండగా ఉంటాం: గీతబంధ్ ట్రస్ట్ కార్యదర్శి సింహాచలం మాట్లాడుతూ గీత కార్మికులు ఏ రాష్ట్రంలో ఉన్నా వారికి ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తమ ట్రస్ట్ అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రమాదవశాత్తు గీత వృత్తిలో పనిచేసే సామర్థ్యాన్ని కోల్పోయిన వారికి, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన గీత కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడమే ట్రస్ట్ ప్రధాన ఉద్దేశమన్నారు, గీత కార్మికులు సురక్షితంగా ఉండాలని, వారి కుటుంబాలు ఆపద సమయంలో ఇబ్బందులు పడకుండా అవసరమైన సమయంలో సహాయం అందించాలనే లక్ష్యంతో ట్రస్ట్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోందని చెప్పారు. రాబోయే రోజుల్లో కూడా గీత కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చినా గీతబంధు సేవా ట్రస్ట్ ముందుండి సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు.

**గీతబంధు సేవా ట్రస్ట్ సేవలు అమూల్యం-- స్థానిక గౌడ సంఘం నాయకులు**



ఈ సందర్భంగా కన్నె కన్నయ్య గౌడ్, మోడం రవీందర్ గౌడ్, రాడం వెంకన్న గౌడ్, చిలువేరు సమ్మయ్య గౌడ్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రాలు వేరైనా గీత కార్మికుల కోసం స్పందించి కేసముద్రం వచ్చి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన గీతబంధు సేవా ట్రస్ట్ సేవలు అమూల్యమైనవని కొనియాడారు.గీత కార్మికుల కుటుంబాలు కష్టాల్లో ఉన్న సమయంలో వారి బాధను అర్థం చేసుకుని, ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా సహాయం అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కేసముద్రం వరకు వచ్చి గీత కార్మికుల కుటుంబాలకు అండగా నిలవడం గౌడన్నల ఐక్యతకు, మానవతా దృక్పథానికి నిదర్శనమని అన్నారు.గీతబంధు సేవా ట్రస్ట్ ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా గీత కార్మికులకు అవసరమైన సమయంలో ఇదే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

**సింహాచలం గారికి ఘన సన్మానం**

బాధిత గీత కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన గీతబంధు సేవా ట్రస్ట్ కార్యదర్శి సింహాచలం గారిని ఘనంగా సన్మానించి, శాలువాతో సత్కరించి అభినందించారు. గీత కార్మికుల సంక్షేమం కోసం ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జోగు డాంగయ్య గౌడ్,బండారి విజేందర్ గౌడ్, చింతనూరి వెంకన్న గౌడ్, గండి శ్రీనివాస్ గౌడ్, పబ్బటి సారంగపాని,బండారి గోపి గౌడ్,ఓరుగంటి వెంకన్న,పోడేటి దినేష్ గౌడ్, రాడేం శ్రీనివాస్ గౌడ్,దొమ్మటి రాజు గౌడ్, బండారు గోపిచందర్, బండారు రాజు గౌడ్, బండారు శ్రవణ్ గౌడ్,పబ్బతి సత్యనారాయణ గౌడ్, బాధిత కుటుంబ సభ్యులు, గీత బంద్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చింతల్‌బస్తి హిల్ కాలనీలో దోమల నివారణ చర్యలను పరిశీలించిన డైరెక్టర్ డా. డి. రవీంద్ర నాయక్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**

ఖైరతాబాద్ పరిధిలోని చింతల్‌బస్తి హిల్ కాలనీలో దోమల నివారణలో భాగంగా నిర్వహించిన ఫాగింగ్ కార్యక్రమాన్ని ప్రజారోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా. డి. రవీంద్ర నాయక్ గారు పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫాగింగ్‌తో పాటు జీహెచ్‌ఎంసీ మరియు ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో ముందస్తుగా లార్వా నిర్మూలన కార్యక్రమాలు చేపట్టి దోమల ఉత్పత్తిని అరికట్టాలని సూచించారు.

డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా కేసులు నమోదైన వెంటనే సత్వర చర్యలు చేపట్టి, కేసు నమోదైన ప్రాంతంలో ఫీవర్ సర్వేలు, ALO కార్యకలాపాలు, IRS, ISS, హెల్త్ క్యాంపులు, IEC అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీఎంఓహెచ్ డా. అమర్ సింగ్ నాయక్ గారు, అడిషనల్ డైరెక్టర్ (మలేరియా & ఫైలేరియా) డా. కె. పద్మజగారు , ఏఎంఓహెచ్ డా. చంద్రశేఖర్ రెడ్డి గారు, సీనియర్ ఎంటమాలజిస్ట్ గంగప్ప గారు, జిల్లా మలేరియా అధికారి ఎస్. ఆంజనేయులు గారు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది , ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.





# ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసిన కాళోజీ హెల్త్ యూనివర్సిటీ

- **ఆగస్టు 5 నుంచి 12 వరకు రిజిస్ట్రేషన్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 04:**

తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్, డెంటల్ కళాశాలల్లో 2026––27 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్ (MBBS), బీడీఎస్ (BDS) కోర్సుల్లో కాంపిటెంట్ అథారిటీ కోటా (కన్వీనర్ కోటా) సీట్లలో ప్రవేశాల కోసం కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. NEET UG––2026లో క్వాలిఫై అయిన విద్యార్థులు ఆగస్టు 5 ఉదయం 6 గంటల నుంచి ఆగస్టు 12 సాయంత్రం 6 గంటల వరకు https://tsmedadm.tsche.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని యూనివర్సిటీ సూచించింది. సీట్ల మ్యాట్రిక్స్‌ను వెబ్ ఆప్షన్లకు ముందు ప్రత్యేకంగా ప్రకటిస్తామని పేర్కొంది. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకునే ముందు ప్రాస్పెక్టస్‌ను పూర్తిగా చదివి, అర్హతలు, రిజర్వేషన్లు, అవసరమైన ధ్రువపత్రాలు, నిబంధనలను పరిశీలించి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని విశ్వవిద్యాలయం సూచించింది. పూర్తి వివరాలు, సమాచారం కోసం www.knruhs.telangana.gov.in వెబ్‌సైట్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కోరింది.

**విద్యార్థులకు ముఖ్యమైన సూచనలు**

- **ఆన్‌లైన్ దరఖాస్తుతో పాటు అన్ని సర్టిఫికెట్లను తప్పకుండా అప్‌లోడ్ చేయాలి.**
- **నమోదు ప్రక్రియ ఒక్కసారి మాత్రమే ఉంటుంది. ప్రతి రౌండ్ కౌన్సెలింగ్‌కు మళ్లీ సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదు.**
- **సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం తాత్కాలిక మెరిట్ జాబితా విడుదల చేస్తారు.**

అనంతరం వెబ్ ఆప్షన్లు, కౌన్సెలింగ్ షెడ్యూల్, సీట్ల మ్యాట్రిక్స్‌ను వెబ్‌సైట్‌లో ప్రకటిస్తారు. వెబ్ ఆప్ష న్లు ఇచ్చేటప్పుడు కళాశాలల ప్రాధాన్యత క్రమాన్ని జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలని విశ్వవిద్యాలయం సూచించింది.

# ఎయిర్ ఇండియా విమానంలో గాల్లో తీవ్ర అలజడి

- **17 మందికి గాయాలు, ఢిల్లీలో సురక్షిత ల్యాండింగ్**

**న్యూఢిల్లీ, వెలుతురు ఆగస్టు 04:**

థాయ్‌లాండ్‌లోని పుకెట్ నుంచి ఢిల్లీకి వస్తున్న ఎయిర్ ఇండియా విమానంలో గాల్లో అలజడి సంభవించడంతో విమానం ఒక్కసారిగా ఎత్తు కోల్పోయి 13 మంది ప్రయాణికులు, నలుగురు కేబిన్ సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం చోటుచేసుకున్న ఈ ఘటనలో ఎయిర్‌బస్ A320 నియో విమానంలో మొత్తం 137 మంది ప్రయాణికులు, 8 మంది సిబ్బంది ఉన్నారు. ఈ ఆకస్మిక ఘటన తర్వాత విమానం మామూలు స్థితికి చేరుకుని ఉదయం 11:07 గంటలకు ఢిల్లీ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది.గాయపడిన వారందరినీ వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం అందించగా, సాయంత్రం నాటికి ఐదుగురు ప్రయాణికులు డిశ్చార్జ్ అయ్యారని, మిగిలిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఎయిర్ ఇండియా ప్రతినిధి వెల్లడించారు. బాధితులకు మరియు వారి కుటుంబాలకు ఎయిర్ ఇండియా బృందాలు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంపై పౌర విమానయాన నియంత్రణ సంస్థలకు సమాచారం అందించామని, విచారణకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నామని యాజమాన్యం స్పష్టం చేసింది.విమానంలో ప్రయాణించిన ఒక ప్రయాణికుడు ప్రమాద తీవ్రతను వివరిస్తూ ఇది తమకు "రెండవ జన్మ" వంటిదని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విమానం ప్రయాణిస్తున్న సమయంలో సీట్‌బెల్ట్ సైన్ ఆన్‌లో లేకపోవడంతో తన తండ్రి కాఫీ తాగుతూ కూర్చున్నారని, ఒక్కసారిగా పెద్ద జెర్క్ రావడంతో




ఆయన గాల్లోకి లేచి విమానం పైకప్పును బలంగా ఢీకొని కిందపడిపోయారని తెలిపారు.అలాగే తన తల్లి, భార్య, రెండేళ్ల కుమార్తె కూడా గాల్లోకి ఎగిరి సీట్ల మధ్యలో పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్ట్‌లోని వైద్య బృందం ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం తాము డిశ్చార్జ్ అయ్యామని చెప్పారు. ప్రమాద సమయంలో ప్రయాణికులంతా తీవ్ర భయాందోళనతో కేకలు వేశారని, అయితే పైలట్, కేబిన్ సిబ్బంది వేగంగా స్పందించి తమను ప్రశాంతపరిచారని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో విమాన ప్రయాణ భద్రతను మెరుగుపరచేందుకు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

# ఈ20 పెట్రోల్‌పై కేజ్రీవాల్ ఆందోళన

- **ప్రధాని నివాసం వద్దకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు**
- **ప్రధాని నివాసానికి పాదయాత్రగా బయలుదేరిన ఆప్ నేతలు**
- **కేజ్రీవాల్, సిసోదియా సహా పలువురిని అడ్డుకున్న ఢిల్లీ పోలీసులు**
- **ఈ20 పెట్రోల్‌కు వ్యతిరేకంగా 2.3 లక్షల వినతిపత్రాలు సమర్పించాలన్న ఆప్**
- **స్వచ్ఛమైన పెట్రోల్, ఈ20లో వినియోగదారులకు ఎంపిక ఇవ్వాలని డిమాండ్**
- **కేజ్రీవాల్ ఆరోపణలను ఖండించిన బీజేపీ**
- **రాజ్‌ఘాట్ వద్ద ఈ20కు వ్యతిరేకంగా రవాణా సంఘాల నిరసన**

**న్యూఢిల్లీ, వెలుతురు, ఆగస్టు 4:**



ఈ20 పెట్రోల్‌కు వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ చేపట్టిన ఆందోళన మంగళవారం ఢిల్లీలో ఉద్రిక్తతకు దారితీసింది. ప్రధాని నివాసానికి వినతిపత్రాలు సమర్పించేందుకు పాదయాత్రగా బయలుదేరిన ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా, పార్టీ నేత జాస్మిన్ షా సహా పలువురు నేతలను ఢిల్లీ పోలీసులు ఫిరోజ్ షా రోడ్ వద్ద అడ్డుకున్నారు. దీంతో ఆప్ నేతలు, కార్యకర్తలు అక్కడే రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు.ఇథనాల్ మిశ్రమంతో కూడిన ఈ20 పెట్రోల్ వల్ల కోట్లాది వాహన యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆప్ ఆరోపిస్తోంది. ఈ విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజల నుంచి 2.30 లక్షలకు పైగా వినతి పత్రాలు సేకరించినట్లు తెలిపింది. వాటిని ప్రధాని నరేంద్ర మోదీకి అందజేయడానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారని కేజ్రీవాల్ అన్నారు.ప్రజలకు స్వచ్ఛమైన పెట్రోల్ లేదా ఈ20 పెట్రోల్‌లో తమకు నచ్చినదాన్ని ఎంచుకునే అవకాశం కల్పించాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. ఈ20నే ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తే, సాధారణ పెట్రోల్ కంటే తక్కువ ధరకు విక్రయించాలని సూచించారు. వాహన యజమానుల నుంచి ఫిర్యాదులు వస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. ఈ అంశంపై చర్చించేందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని ఇప్పటికే ప్రధానికి లేఖ రాసినట్లు తెలిపారు.మరోవైపు కేజ్రీవాల్ ఆరోపణలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ప్రజలకు స్వచ్ఛమైన పెట్రోల్ లేదా ఈ20 పెట్రోల్‌లో తమకు నచ్చినదాన్ని ఎంచుకునే అవకాశం కల్పించాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ మాట్లాడుతూ, ఈ20 పెట్రోల్‌పై ఆప్ ఆందోళన రాజకీయ ప్రేరేపితమైందని విమర్శించారు. ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ కార్యక్రమాన్ని ప్రభుత్వం శాస్త్రీయంగా, పారదర్శకంగా అమలు చేస్తోందని చెప్పారు. మొక్కజొన్న, చెరకు వంటి వ్యవసాయ పంటల నుంచి ఇథనాల్ ఉత్పత్తి అవుతుందని, దీని ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. కేజ్రీవాల్ ప్రచారం రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకమని ఆరోపించారు.ప్రజలకు స్వచ్ఛమైన పెట్రోల్ లేదా ఈ20 పెట్రోల్‌లో తమకు నచ్చినదాన్ని ఎంచుకునే అవకాశం కల్పించాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. ఇక ఢిల్లీలోని పలు రవాణా సంఘాలు కూడా ఈ20 పెట్రోల్‌కు వ్యతిరేకంగా రాజ్‌ఘాట్ వద్ద నిరసన చేపట్టాయి. మొదట పార్లమెంట్ వరకు పాదయాత్రకు పిలుపునిచ్చినప్పటికీ, పోలీసులు అనుమతి నిరాకరించడంతో మహాత్మా గాంధీ సమాధి వద్ద తమ వినతులను సమర్పించాయి.ఈ20 పెట్రోల్ వల్ల వాహనాల మైలేజీ తగ్గుతుందని, ఇంజిన్‌పై ప్రభావం పడే అవకాశం ఉందని కొందరు వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ఈ20 పూర్తిగా సురక్షితమని, రైతుల ఆదాయం పెంచడంతో పాటు ఇంధన దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడంలో ఇది కీలకమని చెబుతోంది. అలాగే పెట్రోల్‌లో 20 శాతానికి మించి ఇథనాల్ కలిపే ప్రతిపాదన లేదని స్పష్టం చేస్తోంది.

# కాంగ్రెస్ నేతలు క్షుద్ర రాజకీయాలకు తెరలేపారు: బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

- **1,300 మంది బలిదానాలతో ఏర్పడిన పవిత్ర తెలంగాణను నీచ వ్యాఖ్యలతో అపవిత్రం చేస్తున్నారు**
- **హరీష్ రావుపై నిరాధార ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నేతలు హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి**
- **గాంధీ భవన్‌ను 'గ్రహచార భవన్'గా మార్చారు: రేవంత్ రెడ్డి, సునీల్ కనుగోలు స్క్రిప్ట్‌పై ధ్వజం**

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 04:**

1,300 మంది అమరుల త్యాగాలు, బలిదానాలతో సిద్ధించిన పవిత్ర తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ నేతలు తమ జుగుప్సాకరమైన నీచ వ్యాఖ్యలతో అపవిత్రం చేస్తున్నారని భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు క్షుద్ర పూజల పేరుతో చౌకబారు క్షుద్ర రాజకీయాలకు తెరలేపారని మండిపడ్డారు.మాజీ మంత్రి తనీర్ హరీష్ రావుపై కాంగ్రెస్ నేతలు అద్దంకి దయాకర్, సామా రామ్మోహన్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్రమైన మరియు సంపూర్ణ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, సిగ్గు ఎగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు.రాజకీయ పార్టీలు శాస్త్రీయ దృక్పథంతో మాట్లాడాలి తప్ప ఇలాంటి మూఢనమ్మకాలపై చిల్లర విమర్శలు చేయడం సరైంది కాదని ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. "నేను స్వయంగా శివ భక్తుడిని. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు మా మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయి. దేవాలయాలకు వెళ్లి పూజలు చేసుకోవడం రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. హరీష్ రావు తనకు ఇష్టమైన ఆలయాలకు వెళ్లడం ఆయన వ్యక్తిగత అంశం. దానిని క్షుద్ర పూజలతో ముడిపెట్టి హరీష్ రావునే కాకుండా, ప్రపంచంలో ఉన్న హిందువులను, అఘోరాలను కాంగ్రెస్ నాయకులు అవమానించారు" అని వ్యాఖ్యానించారు. ఉ జ్జయినీ మహంకాళి, బల్కంపేట ఎల్లమ్మ, మేడారం జాతరకు వెళ్లే కోట్లాది మంది భక్తులు క్షుద్ర పూజలకే వెళ్తున్నారని కాంగ్రెస్ భావిస్తోందా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ 'మాంత్రిక, తాంత్రిక కుమార్'గా మారి గాంధీ భవన్‌ను 'గ్రహచార భవన్'గా మార్చేశారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీలోని అనామక నేతలకు




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన వ్యూహకర్త సునీల్ కనుగోలు కలిసి స్క్రిప్ట్‌లు ఇస్తున్నారని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. "తెలంగాణ వితలాచార్య రేవంత్ రెడ్డి రాసిచ్చిన స్క్రిప్ట్‌నే మహేష్ కుమార్ గౌడ్, దయాకర్‌లు చదువుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అర్ధరాత్రి 12 గంటలకు ఎవరికీ తెలియకుండా సీఎం క్యాంప్ ఆఫీస్ గృహప్రవేశం చేశారు. మరి అక్కడికి ఏ మాంత్రికుడిని పిలిపించారో చెప్పాలి?" అని నిలదీశారు.అలాగే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గతంలో 52 రోజుల పాటు ఎవరికీ తెలియకుండా రహస్య ప్రదేశానికి వెళ్లారని, ఆయన కూడా క్షుద్ర పూజలకే వెళ్లారా అని ప్రశ్నించారు. హరీష్ రావు పంపిన లీగల్ నోటీసులకు కాంగ్రెస్ నేతలు వెంటనే సమాధానం ఇవ్వాలని, హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ తీరును ఎండగడుతూనే, బీజేపీ మౌనాన్ని కూడా ఆయన ప్రశ్నించారు.

# పాముకాటుతో వ్యక్తి మృతి

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 04:**

పోలీస్ స్టేషన్ పరిధిలోని మునిపంపుల గ్రామానికి చెందిన ఉంద్రాతి వెంకన్న (33), కూలీ మృతి చెందిన ఘటనకు సంబంధించి కేసు నమోదు చేయబడినది. ఫిర్యాదు దారు ఉంద్రాతి నవనీత, భర్త వెంకన్న, వయస్సు 27 సంవత్సరాలు, నివాసం ము నిపంపుల గ్రామం ఇచ్చిన ఫిర్యాదు మేరకు, మృతుడు ఉంద్రాతి వెంకన్న భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తుండగా 31-07-2026 తేదీన కొత్తగూడెం గ్రామంలో ఇంటి నిర్మాణ పనుల వద్ద పని చేస్తున్న సమ యంలో విషపూరిత పాము కాటు వేయడంతో అస్వస్థతకు గురయ్యాడు. ప్రభుత్వ ఆసుపత్రి, రామన్నపేటకు తరలించగా, వైద్యులు మెరుగైన చికిత్స కోసం నల్గొండ



ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అనంతరం పరిస్థితి విషమించడంతో నల్గొండలోని పెరుమాండ్ల ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ 03-08-2026 తేదీన మధ్యాహ్నం సుమారు 3:00 గంటలకు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది.


# ఆగస్టు 15లోగా 13,046 వ్యవసాయ కుంటల నిర్మాణం పూర్తి చేయాలి

- **రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయ తీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి**

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 4, 2026:**



ఆగస్టు 15లోగా రాష్ట్రవ్యాప్తంగా 13,046 వ్యవసాయ కుంటల నిర్మాణాన్ని పూర్తి చేయాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరా జ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దానకిషోర్ జిల్లా అధికారులనుఆదేశించారు.మంగళవారం గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయం నుండివీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు (డీఆర్‌డీఓలు), జిల్లా పంచాయతీ అధికారులు (డీపీవోలు), జడ్పీ సీఈఓలు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులతో ఆయన సమీక్ష నిర్వహించారు.వీబీ-జీ రామ్-జీ, తెలంగాణ జలసిరి, గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీఎస్‌ఏపీ) అమలుపై సమీక్షిస్తూ ప్రతి గ్రామ పంచాయతీలో వ్యవసాయ కుంటల గుర్తింపు, పరిపాలనా అనుమతులు, పనుల ప్రారంభాన్ని వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ప్రతి జిల్లాలో కనీసం 50 ఎకో ఫార్మ్ పాండ్లను సెర్ప్-ఎన్ఆర్ఎల్ఎం, పశుసంవర్ధక, ఉద్యాన, మత్స్యశాఖల సమన్వయంతో చేపట్టాలని సూచించారు. తెలంగాణ జలసిరి కింద వ్యవసాయ కుంటలు, ఇంకుడు గుంతలు, పర్కొలేషన్ ట్యాంకులు, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, బహిరంగ బావుల అభివృద్ధి వంటి నీటి సంరక్షణ పనులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో ప్రతిరోజూ తనిఖీలు నిర్వహిస్తూ మండలస్థాయి అధికారులతో నిరంతరం సమీక్షలు చేపట్టి లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికల



(జీపీఎస్‌ఏపీ) మాన్యువల్ తయారీని పూర్తి చేసి, ప్రతి గ్రామపంచాయతీకి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి మూడేళ్ల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ దివ్య తో పాటు శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బాలికల రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో మహిళా సిబ్బందినే నియమించాలి

- **తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్**

**హైదరాబాద్ ఆగస్టు 04 (వెలుతురు) :**

జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని టీఆర్‌ఈఐఎస్ (TREIS) ఆధ్వర్యంలో నడుస్తున్న బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో విధులు నిర్వహిస్తున్న పురుష ప్రిన్సిపాల్, గెస్ట్ పురుష ఫ్యాకల్టీని వెంటనే తొలగించి వారి స్థానంలో మహిళా ప్రిన్సిపాల్, మహిళా గెస్ట్ ఫ్యాకల్టీని నియమించాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్ ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2016లో జారీ చేసిన జీవో నెం. 1274 ప్రకారం బాలికల విద్యాసంస్థల్లో మహిళా సిబ్బంది ఉండాల్సి ఉన్నప్పటికీ, కొడకండ్ల టీఆర్‌ఈఐఎస్ బాలికల రెసిడెన్షియల్ విద్యాసంస్థలో 2022 నుంచి పురుష ప్రిన్సిపాల్‌తో పాటు పురుష గెస్ట్ ఫ్యాకల్టీ




కొనసాగడం నిబంధనలకు విరుద్ధమని ఆరోపించారు. యుక్తవయసులో ఉన్న విద్యార్థినులు ఆరోగ్య, వ్యక్తిగత సమస్యలను మహిళా సిబ్బందితోనే సులభంగా పంచుకోగలరని, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ అంశంపై విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి, టీఆర్‌ఈఐఎస్ కార్యదర్శి, జనగామ జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ స్పందన లేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని వెంటనే పురుష గెస్ట్ ఫ్యాకల్టీని తొలగించి, పురుష ప్రిన్సిపాల్‌ను బదిలీ చేసి మహిళా ప్రిన్సిపాల్‌తో పాటు మహిళా గెస్ట్ ఫ్యాకల్టీని నియమించాలని జిలుకర రవికుమార్ విజ్ఞప్తి చేశారు.



# సింగరేణి పరిరక్షణకు సమగ్ర ప్రణాళిక రూపకల్పన చేయాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 04:**



తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిలాంటి సింగరేణి కాలరీస్ సంస్థను పరిరక్షించేందుకు మరియు బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సంయుక్తంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని మఖ్దూమ్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణికి అత్యంత కీలకమైన మణుగూరు డీప్ బ్లాక్‌ను సంస్థకే దక్కేలా చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఏఐటీయూసీ నాయకత్వంలో కార్మికులు చేపట్టిన నిరంతర పోరాటాల ఫలితంగానే ఈ బ్లాక్ సింగరేణి వద్దే నిలిచిందని, భవిష్యత్తులో కూడా అన్ని బొగ్గు బ్లాకులను ప్రభుత్వ రంగ పరిధిలోనే ఉంచాలని స్పష్టం చేశారు.ఒకవైపు సింగరేణి సంస్థను ప్రైవేటీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించిన కూనంనేని సాంబశివరావు, ప్రభుత్వ శాఖల నుంచి సింగరేణికి రావాల్సిన రూ. 56,000 కోట్ల బకాయిలు నిలిచిపోవడం వల్ల సంస్థ తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురవుతోందన్నారు. సంస్థలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న దాదాపు 40,000 మంది కాంట్రాక్ట్ కార్మికులను విడతల వారీగా క్రమబద్ధీకరించాలని, కొత్త బొగ్గు గనులను అభివృద్ధి చేయాలని మరియు ప్రైవేటు సంస్థలకు కేటాయించిన బొగ్గు బ్లాకులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎంఎండీఆర్ చట్టం కింద వేలం ప్రక్రియ నుండి సింగరేణి బ్లాకులకు మినహాయింపు లభించేలా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు లేవనెత్తుతున్న న్యాయమైన కోరికలను యాజమాన్యం చర్చల ద్వారా పరిష్కరించి, ప్రతిపాదిస్తున్న సమ్మెను నివారించాలని సూచించారు.ఈ సందర్భంగా ఇతర ప్రజా సమస్యలపై మాట్లాడిన సీపీఐ నేత, విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను, రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన నిధులను, అసంఘటిత రంగ కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలను త్వరితగతిన నిర్వహించడంతో పాటు ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. సాగునీటి రంగానికి సంబంధించి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను వెంటనే పునరుద్ధరించాలని మరియు తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించేందుకు కనీసం 10 రోజుల పాటు శాసనసభ వర్షాకాల సమావేశాలను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలను వెల్లడిస్తూ, ఆగస్టు 6 నుండి 14 వరకు దేశవ్యాప్తంగా పాదయాత్రలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కూనంనేని ప్రకటించారు. అనంతరం సెప్టెంబర్ 1న ఢిల్లీలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టనున్నట్లు తెలిపారు.

# నిజామాబాద్‌లో అరె కటిక సంఘం బోనాల వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారు





**నిజామాబాదు వెలుతురు ఆగస్టు 04:**

నిజామాబాద్ పట్టణంలో అరె కటిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల మహోత్సవంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించే ఇలాంటి పండుగలు మన సంస్కృతికి గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ నిజామాబాద్ మేయర్ ఉమారాణి, డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి రామకృష్ణ, మల్లికార్జున్, కార్పొరేషన్ చైర్మన్లు శేఖర్ గౌడ్, కేశ వేణు ,మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత,దయాకర్ తదితరులు పాల్గొన్నారు. అరె కటిక సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

- విద్యార్థులందరికీ కంప్యూటర్ విద్య ఎంతో అవసరమన్న మంత్రి
- రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచేలా బోధించాలని ఆదేశం
- ప్రతి విద్యార్థి పాఠశాల ఆవరణలో మొక్క నాటాలని పిలుపు
- విద్యాబోధన, భోజన నాణ్యత పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు

**ములుగు, వెలుతురు, ఆగస్టు 4:**

విద్యార్థులు చదువును భారంగా భావించకుండా ఇష్టంతో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, నేటి తీవ్రమైన పోటీ ప్రపంచంలో విజేతలుగా నిలవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. చదువుతో పాటు నైతిక విలువలు, సంస్కారాన్ని అలవర్చుకున్నప్పుడే సమాజంలో సరైన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని చేరుకోవడానికి క్రమశిక్షణతో శ్రమించాలని సూచించారు.మంగళవారం రోజున వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలో సమగ్ర శిక్షణ నిధుల ఆధ్వర్యంలో రూ. 2 కోట్ల 30 లక్షల భారీ వ్యయంతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) భవనం, అదనపు తరగతి గదులు మరియు ఆధునిక సైన్స్ ప్రయోగశాల భవనాలను జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావుతో కలసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు.ప్రస్తుత ఆధునిక డిజిటల్ యుగంలో ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం, సాంకేతిక విద్య ఎంతో అవసరమని మంత్రి సీతక్క అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో మనుషులు పట్టుదలతో తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, అసాధ్యాలను సైతం సుసాధ్యం చేయవచ్చని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులు కూడా గొప్ప చదువులు చదివి, భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించి సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు ధ్యానం చేయడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు.ప్రైవేటు పాఠశాలల్లో లభించే బోధనకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఉపాధ్యాయులు నూతన, ఆధునిక పద్ధతుల్లో పాఠాలు బోధించాలని మంత్రి సూచించారు. నిరుపేద విద్యార్థులను భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని చెప్పారు. ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తోందని వెల్లడించారు.వచ్చే వార్షిక పరీక్షల ఫలితాల్లో తమ జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయిలోనే మొదటి స్థానంలో నిలిచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికతో బోధన సాగించాలని మంత్రి ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులకు భవనాలు, మౌలిక వసతులు, ఇతరత్రా ఏ చిన్న సమస్య ఎదురైనా తక్షణమే ఉపాధ్యాయుల దృష్టికి లేదా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.నేటి ప్రపంచంలో మహిళలు ఏ



విషయంలోనూ పురుషులకు తక్కువ కాదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. వివిధ రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటూ అత్యున్నత పదవులను అధిరోహించి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచారని గుర్తుచేశారు. బాలికలు స్వయంశక్తితో ముందడుగు వేయాలని, ఆత్మవిశ్వాసంతో తమ కలలను నిజం చేసుకోవాలని కోరారు.పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పేందుకు పర్యావరణ పరిరక్షణ ఎంతో ముఖ్యమని మంత్రి తెలిపారు. దీనికోసం ప్రతి విద్యార్థి పాఠశాల పరిసర ప్రాంతాల్లో కనీసం ఒక మొక్కను నాటి, దాన్ని క్రమం తప్పకుండా నీళ్లు పోసి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. చెట్లను పెంచడం వల్ల స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణం లభిస్తాయని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన నాణ్యతను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను నిరంతరం పరిశీలించడానికి ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించిందని మంత్రి వెల్లడించారు. అంతకుముందు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాలంపేటలోని రామప్ప దేవాలయం వద్ద కేంద్ర ప్రభుత్వ 'ప్రసాద్' పథకం కింద రూ. 61.99 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న పర్యాటక అభివృద్ధి పనులను కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావుతో కలసి మంత్రి సీతక్క క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.



# ఉదయనిధి స్టాలిన్ అరెస్ట్

- త్రిష పేరు ప్రస్తావించడంతో చిక్కులు
- ఉదయనిధి అరెస్ట్‌తో తమిళనాడులో రాజకీయ దుమారం
- కావేరీ జలాల నిరసన సభలో వ్యాఖ్యలు వివాదాస్పదం
- ఉదయనిధిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసిన పోలీసులు
- త్రిషపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ప్రతిపక్షాల విమర్శలు
- "నేను మాట్లాడింది కావేరీ గురించే" అని ఉదయనిధి వివరణ
- జాతీయ మహిళా కమిషన్‌ను ఆశ్రయించిన టీవీకే
- బెయిల్ కోసం మద్రాస్ హైకోర్టును ఆశ్రయించిన డీఎంకే నేత

**చెన్నై, వెలుతురు, ఆగస్టు 4:**



కావేరీ జలాల వివాదంపై జరిగిన నిరసన సభలో చేసిన వ్యాఖ్యలు డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్‌ను రాజకీయంగా ఇబ్బందుల్లోకి నెట్టాయి. తంజావూరులో సోమవారం నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో నటి త్రిషను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో పోలీసులు కేసు నమోదు చేసి ఆయనను అరెస్ట్ చేశారు. అనంతరం విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.కావేరీ నదీ జలాల అంశంపై ప్రసంగిస్తూ విజయ్ ప్రభుత్వంపై ఉదయనిధి తీవ్ర విమర్శలు చేశారు. డెల్టా ప్రాంత రైతుల ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇదే సమయంలో సభలో ఉన్న కొందరు కార్యకర్తలు "త్రిష.. త్రిష" అంటూ నినాదాలు చేయగా, ఆ సందర్భంలో ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు ద్వంద్వార్థంగా ఉన్నాయని విమర్శలు వ్యక్తమయ్యాయి. అయితే తాను ఎలాంటి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయలేదని, తన వ్యాఖ్యలు పూర్తిగా కావేరీ అంశానికే సంబంధించినవేనని ఉదయనిధి వివరణ ఇచ్చారు.ఈ ఘటనపై ప్రతిపక్ష టీవీకే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మహిళలను అవమానించేలా మాట్లాడటం ఏ మాత్రం సమర్థనీయం కాదని, డీఎంకే రాజకీయాల స్థాయి ఎంత దిగజారిందో ఈ వ్యాఖ్యలే చెబుతున్నాయని టీవీకే నేతలు మండిపడ్డారు. భాజపా నాయకులు కూడా ఉదయనిధి వ్యాఖ్యలను ఖండిస్తూ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఉదయనిధి వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టీవీకే జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. మహిళ గౌరవాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. అలాగే ఉదయనిధి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది.ఈ ఘటనతో తమిళనాడులో డీఎంకే, టీవీకే మధ్య రాజకీయ విమర్శలు మరింత ముదిరాయి. ఉదయనిధి నివాసం ముందు విజయ్ అభిమానులు, టీవీకే కార్యకర్తలు నిరసనకు దిగారు. మరోవైపు అరెస్టు అనంతరం బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఉదయనిధి మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్‌పై అత్యవసర విచారణ జరగనుంది.

# "రాజీనామా చేస్తే నిమిషాల్లో ఆమోదిస్తా"


- కర్ణాటక ముఖ్యమంత్రి సీఎం డీకే శివకుమార్
- మంత్రిపదవులు దక్కనివారిలో అసంతృప్తి సెగ
- మంత్రివర్గ విస్తరణ తర్వాత కాంగ్రెస్‌లో అసంతృప్తి వెల్లువ
- మంత్రి పదవులు దక్కని నేతల రాజీనామా హెచ్చరికలు
- రాజీనామాలు చేస్తే వెంటనే ఆమోదిస్తానన్న సీఎం డీకే శివకుమార్
- అసంతృప్త ఎమ్మెల్యేలను బుజ్జగించే పనిలో కాంగ్రెస్ అధిష్ఠానం
- మహిళలకు మంత్రి పదవులు ఇవ్వలేదంటూ విమర్శలు
- మంత్రివర్గంలో చోటు దక్కక నిరాశ వ్యక్తం చేసిన పలువురు నేతలు

**బెంగళూరు, వెలుతురు, ఆగస్టు 4:**



కర్ణాటకలో మంత్రివర్గ విస్తరణ అనంతరం కాంగ్రెస్‌లో అసంతృప్తి తీవ్రరూపం దాల్చింది. మంత్రి పదవులు ఆశించి నిరాశ చెందిన పలువురు ఎమ్మెల్యేలు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా, కొందరు రాజీనామా హెచ్చరికలు కూడా జారీ చేశారు. ఈ పరిణామాల మధ్య ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందిస్తూ, ఎవరైనా రాజీనామా చేస్తే కొన్ని నిమిషాల్లోనే ఆమోదిస్తానని స్పష్టం చేశారు.సోమవారం 20 మంది కొత్త మంత్రులు ప్రమాణస్వీకారం చేయడంతో కర్ణాటక మంత్రివర్గం పూర్తి స్థాయికి చేరుకుంది. అనంతరం కొత్త మంత్రులతో సమావేశమైన సీఎం, కరువు ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు కూడా క్షేత్రస్థాయి పర్యటనలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.మంత్రి పదవులు దక్కని నేతలకు సహనం అవసరమని డీకే శివకుమార్ సూచించారు. తాను కూడా గతంలో ఎన్నోసార్లు నిరాశను ఎదుర్కొన్నప్పటికీ పార్టీని వీడలేదని గుర్తు చేశారు. వీరేంద్ర పాటిల్ హయాంలో బంగారప్ప, మల్లికార్జున ఖర్గే, ధర్మసింగ్‌లకు అవకాశాలు రాకపోయినా తర్వాత వారు కీలక స్థానాలకు చేరుకున్నారని ఉదాహరణగా చెప్పారు. పార్టీనే ముఖ్యమని, అందరూ ఓపిక పట్టాలని కోరారు.అసంతృప్తిని తగ్గించేందుకు బోర్డులు, కార్పొరేషన్లలో కొత్త నియామకాలు చేపడతామని సీఎం తెలిపారు. ముందుగా ప్రస్తుత పదవుల్లో ఉన్న వారితో రాజీనామాలు చేయించి, పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తామని, ఆ తర్వాత ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా మాట్లాడతానని చెప్పారు.అసంతృప్త ఎమ్మెల్యేలను బుజ్జగించే బాధ్యతను కూడా పార్టీ సీనియర్ నేతలకు అప్పగించారు. మంత్రి పదవి దక్కని ఎమ్మెల్యే ఎం. కృష్ణప్పను ఒప్పించేందుకు మంత్రులు ఎన్. చెలువరాయస్వామి, హెచ్.సీ. బాలకృష్ణ ఆయన నివాసానికి వెళ్లినా భేటీ కాలేక వెనుదిరిగారు. మరోవైపు విజయనగర నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ పదాధికారులు కృష్ణప్పకు మంత్రి పదవి ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ సామూహిక రాజీనామాలు సమర్పించారు.మహిళలకు మంత్రివర్గంలో తగిన ప్రాధాన్యం దక్కలేదన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఐదుగురు మహిళా ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ఒక్కరికీ మంత్రి పదవి ఇవ్వలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే నయన మోతమ్మ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న మహిళా కోటా మంత్రి పదవి కోసం ఇప్పటికే పలువురు నేతలు ప్రయత్నాలు ప్రారంభించారు.కర్ణాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (కేఎస్ఆర్టీసీ) చైర్మన్, కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎస్.ఆర్. శ్రీనివాస్ కూడా మంత్రి పదవి దక్కకపోవడంతో తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాజకీయాల్లో ఎదగాలంటే అండదండలు లేదా డబ్బు అవసరమని వ్యాఖ్యానిస్తూ తన అసంతృప్తిని వెల్లడించారు.అయితే అందరూ తిరుగుబాటు బాట పట్టలేదు. మొదట రాజీనామా చేస్తానని ప్రకటించిన ఎమ్మెల్యే బేలూరు గోపాలకృష్ణ, ముఖ్యమంత్రితో సమావేశమైన తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. పార్టీతోనే కొనసాగి కాంగ్రెస్ బలోపేతానికి పనిచేస్తానని ప్రకటించారు.మాజీ మంత్రి కేఎన్ రాజన్నకు కూడా మంత్రి పదవి దక్కకపోవడం చర్చనీయాంశమైంది. తుమకూరు జిల్లాకు ప్రాతినిధ్యం దక్కుతుందని ఆశించామని, అయితే పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తామని ఆయన కుమారుడు, ఎమ్మెల్సీ రాజేంద్ర తెలిపారు.

# ప్రముఖ నటుడు ప్రదీప్ రావత్ కన్నుమూత



ప్రముఖ నటుడు ప్రదీప్ సింగ్ రావత్ (74) కన్నుమూశారు. ముంబయిలోని ఆయన నివాసంలో గుండెపోటుతో మృతిచెందారు. 1952లో దిల్లీలో జన్మించిన ఆయన.. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళతోపాటు ఇతర భాషల్లో నటించారు. అలాగే కొన్ని దూరదర్శన్ టీవీ సీరియల్స్‌లో కూడా నటించారు. కెరీర్ తొలి రోజుల్లో ఎక్కువగా విలన్‌గా నటించిన ప్రదీప్ రావత్.. ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గానూ చేశారు.

**'సై'తో మొదలై...**

తెలుగులో నితిన్ – రాజమౌళి 'సై' (2004)తో ఆయన టాలీవుడ్ ప్రయాణం ప్రారంభమైంది. భిక్షూ యాదవ్‌గా ఆయన పండించిన విలనీకి అద్భుతమైన స్పందన వచ్చింది. ఆ తర్వాత వరుసగా తెలుగులో సినిమాలు చేసుకుంటూ వెళ్లారు. 'భద్ర', 'అందరివాడు', 'ఛత్రపతి', 'లక్ష్మీ', 'స్టాలిన్', 'దేశముదురు', 'యోగి', 'జగడం', 'గజిని', 'మస్కా', 'ఓయ్', 'రెబల్', 'నాయక్', 'బాద్షా', 'వన్ నేనొక్కడినే', 'అల్లుడు శీను', 'నేను శైలజ', 'సరైనోడు', 'నేనే రాజు నేనే మంత్రి', 'జై లవ కుశ', 'వాల్తేరు వీరయ్య' తదితర తెలుగు చిత్రాల్లో నటించి మెప్పించారు.

**హిందీలో ఎప్పటి నుంచో...**

హిందీలో 1985లోనే ప్రదీప్ రావత్ ప్రయాణం మొదలైంది. రాజ్ బబ్బర్ 'ఇత్ బార్' సినిమాలో తొలిసారి ఓ చిన్న పాత్రలో కనిపించారు ప్రదీప్ రావత్. ఆతర్వాత చాలా సినిమాల్లో నటిస్తూ వచ్చినా అక్కడ ఆశించినంత పేరు సంపాదించలేకపోయారు. కొన్ని సినిమాల్లో మాత్రమే ప్రామినెంట్ రోల్స్ దక్కాయి. ఆఖరిగా రిలీజ్ అయిన ఆయన సినిమా 'గాయపడ్డ సింహం'. ఈ సినిమా మే 1న విడుదలైంది. ప్రదీప్ రావత్‌కు పేరు తీసుకొచ్చిన 'సై' .. అవార్డులు కూడా తెచ్చి పెట్టింది. 2004లో ఈ సినిమాకుగాను ఫిల్మ్ ఫేర్ బెస్ట్ విలన్, సంతోషం బెస్ట్ విలన్, నంది అవార్డులు వచ్చాయి.


# గాంధీ భవన్‌లో ఘనంగా నిర్వహించిన ఆషాఢ బోనాల మహోత్సవాల్లో పాల్గొన్న డా. రేఖ బోయలపల్లి



**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 4:**

గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆషాఢ బోనాల మహోత్సవాల్లో తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ డా. రేఖ బోయలపల్లి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు సంప్రదాయబద్ధంగా అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా డా. రేఖ బోయలపల్లి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం చేకూరాలని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజల జీవితాల్లో ఆనందం, శ్రేయస్సు నిండాలని ఆకాంక్షిస్తూ అమ్మవారి అన్నప్రసాదాన్ని భక్తిపూర్వకంగా స్వీకరించినట్లు పేర్కొన్నారు.అనంతరం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారిని కలిసి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాళ్లు, జిల్లా అధ్యక్షులు, వివిధ జిల్లాల మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 20 గంటలు పనిచేస్తూనే ఉన్నా.. : కీర్తి సురేశ్



ప్రముఖ నటి కీర్తి సురేశ్ తన సినిమా షూటింగ్స్‌తో ఎంత బిజీగా ఉంటున్నారో తెలుపుతూ ఓ ఆసక్తికర విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు. కంటిమీద కునుకు లేకుండా వరుస షూటింగ్స్‌లో పాల్గొన్నట్లు వెల్లడించారు.
తన వర్క్ షెడ్యూల్ ఎంత కష్టంగా ఉందో వివరిస్తూ కీర్తి సురేశ్ ఓ వీడియోను పోస్ట్ చేశారు. తీవ్ర అలసట కారణంగానే తాను ఈ వీడియోను ఆలస్యంగా పోస్ట్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ''నిన్న ఈ వీడియోను పోస్ట్ చేసే ఓపిక కూడా నాకు లేదు. ఒక షూటింగ్ నుంచి మరో షూటింగ్‌కు వెళ్తూనే ఉన్నా. నిన్న ఉదయం 6 గంటలకు నా గదిలోంచి బయలు దేరాను. మళ్లీ ఇప్పుడు ఉదయం 6 గంటలు అవుతోంది. దాదాపు 24 గంటల తర్వాత నా గదిలోకి అడుగుపెట్టాను. అందులో 20 గంటల పాటు పనిలోనే ఉన్నాను. అసలు విషయం ఏమిటంటే.. మళ్లీ ఇంకో గంటలో నా తర్వాతి షూటింగ్ కోసం బయలుదేరాలి. ఇలాంటి సమస్యల గురించి ఫిర్యాదు చేయడం కూడా మంచిదే. జీవితం అంటే ఇదే కదా? దీన్ని నేను ఓ ఆశీర్వాదంగా భావిస్తున్నాను'' అని కీర్తి పేర్కొన్నారు.
శారీరకంగా ఎంత శ్రమపడినా కీర్తి సురేశ్ తన ఉత్సాహాన్ని కోల్పోలేదు. విరామ సమయంలో తీసిన ఓ మిర్రర్ సెల్ఫీని అభిమానులతో పంచుకున్నారు. అందులో ఆమె ధరించిన తెల్లటి టీషర్ట్‌పై 'ఐ విల్ సర్వైవ్' (నేను నిలబడతా) అని రాసి ఉంది. దాన్ని చూపిస్తూ.. ''మళ్లీ షూటింగ్‌కు వెళ్తున్నా. ఈ రోజు ఈ టీషర్ట్‌పై ఉన్న అక్షరాలకు నిజమైన అర్థం దొరికింది. అవును, నేను నిలబడతా'' అంటూ సరదాగా క్యాప్షన్ ఇచ్చారు. ఇటీవల సినీ పరిశ్రమలో నటీనటుల '8 గంటల పని' గురించి చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఆమె తన బిజీ షెడ్యూల్ గురించి ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకోవడం గమనార్హం.
ప్రస్తుతం కీర్తి సురేశ్ చేతిలో పలు క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. 'రఫ్తార్', 'అక్క', 'రౌడీ జనార్దన' చిత్రాలతో పాటు వెంకటేశ్, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వస్తున్న చిత్రంలో ఆమె నటిస్తున్నారు. ఇలా విభిన్నమైన పాత్రలతో భారతీయ వెండితెరపై ఆమె తనకంటూ ప్రత్యేక ముద్ర వేస్తున్నారు.

# డబ్ల్యూటీసీ ఫైనల్ రేసును బట్టి ముగ్గురు కొత్త పేసర్లపై బీసీసీఐ కన్ను

**తుషార్ దేశ్ పాండే, గుర్జప్‌నీత్ సింగ్, నాచికేత్ భూతేలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్న సెలెక్టర్లు**



భారత టెస్టు క్రికెట్ జట్టు వేగవంతమైన బౌలింగ్ విభాగాన్ని పునర్నిర్మించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి సన్నాహాలు చేస్తోంది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తరచుగా గాయాల బారిన పడటం, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణాల వల్ల సుదీర్ఘ ఫార్మాట్‌లో ఆయన అందుబాటు పరిమితంగా మారుతోంది. ఈ నేపథ్యంలో రాబోయే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ అర్హత రేసును బట్టి జట్టులో నూతన పేసింగ్ లైనప్‌ను వేగవంతంగా చేర్చేందుకు బోర్డు ప్రణాళికలు రచిస్తోంది
ఆగస్టులో శ్రీలంకతో జరిగే టెస్టు సిరీస్ రాబోయే మ్యాచ్‌లలో భారత్ ఫలితాలు డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలను నిర్దేశించనున్నాయి. ఒకవేళ న్యూజిలాండ్ పర్యటన సమయంలో భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించడం ఖాయమైతే, భవిష్యత్ అవసరాల దృష్ట్యా యంగ్ పేసర్లను జాతీయ జట్టులోకి తీసుకురావాలని చూస్తోంది. ఇందులో భాగంగా ముంబై పేసర్ తుషార్ దేశ్‌పాండే, తమిళనాడుకు చెందిన గుర్జప్‌నీత్ సింగ్ మరియు విదర్భ బౌలర్ నాచికేత్ భూతేలను బోర్డు పర్యవేక్షిస్తోంది.
మంచి వేగంతో పాటు పిచ్ నుంచి అదనపు బౌన్స్ రాబట్టే సామర్థ్యం ఉన్న ఈ ముగ్గురు బౌలర్లను అంతర్జాతీయ స్థాయిలో పరీక్షించి, బుమ్రా లేని సమయంలో టెస్టు జట్టును బలంగా తీర్చిదిద్దడమే బిసిసిఐ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.

# అతనికి దక్కాల్సిన క్రెడిట్ ఎప్పుడూ దక్కలేదు


**అజింక్య రహానేను రాహుల్ ద్రవిడ్‌తో పోల్చిన సునీల్ గవాస్కర్**



భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, మిడిలార్డర్ బ్యాటర్ అజింక్య రహానేకు దక్కాల్సినంత గుర్తింపు దక్కలేదని భారత దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డారు. విదేశీ గడ్డపై, ముఖ్యంగా క్లిష్టమైన పరిస్థితుల్లో జట్టును ఆదుకున్న రహానే ఆటతీరును గవాస్కర్ ప్రశంసించారు. భారత జట్టుకు రహానే అందించిన నిస్వార్థమైన సేవలను లెజెండరీ క్రికెటర్, 'ది వాల్' రాహుల్ ద్రవిడ్‌తో పోలుస్తూ గవాస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.
రాహుల్ ద్రవిడ్ తరహాలోనే రహానే కూడా జట్టు ప్రయోజనాల కోసం తనను తాను అంకితం చేసుకున్నాడని గవాస్కర్ కొనియాడారు. "రహానే ఎప్పుడూ జట్టు కోసమే ఆడాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా లాంటి కష్టతరమైన పిచ్‌లపై అతను ఎన్నో కీలకమైన, విలువైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. కానీ, అతనికి రావలసినంత క్రెడిట్ ఎప్పుడూ రాలేదు" అని గవాస్కర్ పేర్కొన్నారు.
ప్రపంచ క్రికెట్‌లో తనకంటూ ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న రహానే, ఎలాంటి పరిస్థితుల్లోనైనా జట్టుకు అండగా నిలిచాడని గవాస్కర్ గుర్తుచేశారు. భారత క్రికెట్ చరిత్రలో రహానే అందించిన అద్భుతమైన విజయాలను, ముఖ్యంగా ఆస్ట్రేలియా గడ్డపై సారథిగా చారిత్రాత్మక సిరీస్ గెలిపించిన తీరును ఎప్పటికీ మరువలేమని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

# 'అది నా తప్పే': బ్రెండన్ మెక్కల్లమ్ నిష్క్రమణపై బెన్ స్టోక్స్ ఆవేదన

ఇంగ్లండ్ టెస్టు జట్టు ప్రధాన కోచ్‌గా బ్రెండన్ మెక్కల్లమ్ తప్పుకోవడంపై ఆ జట్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మెక్కల్లమ్ కోచింగ్ బాధ్యతల నుంచి వైదొలగడానికి తనే ప్రధాన కారణమని, ఆ తప్పు పూర్తిగా తనదేనంటూ స్టోక్స్ సంచలన వ్యాఖ్యలు చేశారు.
గత కొన్ని ఏళ్లుగా 'బాజ్‌బాల్' పేరుతో మెక్కల్లమ్–స్టోక్స్ ద్వయం ఇంగ్లండ్ టెస్టు క్రికెట్‌ను దూకుడుగా నడిపించిన సంగతి తెలిసిందే. అయితే, ఇటీవల జట్టు సాధించిన ఫలితాలు, ప్రదర్శనలో స్థిరత్వం లేకపోవడం వంటి కారణాల వల్ల తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మెక్కల్లమ్ తన పదవికి రాజీనామా చేయగా, స్టోక్స్ మాట్లాడుతూ..
"మెక్కల్లమ్ నిష్క్రమణకు నేనే నింద వహించాలి. కోచ్‌గా ఆయన తన వంతు సహకారాన్ని అందించారు, కానీ మైదానంలో కెప్టెన్‌గా దాన్ని విజయవంతంగా అమలు చేయడంలో నేను విఫలమయ్యాను" అని వ్యాఖ్యానించారు.
మెక్కల్లమ్ మార్గదర్శకత్వంలో ఇంగ్లండ్ టెస్టు క్రికెట్‌లో విప్లవాత్మక మార్పులు వచ్చినప్పటికీ, అనుకున్న రీతిలో సుదీర్ఘ విజయావకాశాలను అందుకోలేకపోవడంతో ఈ కాంబినేషన్ ఇక్కడితో ముగిసింది.



# వరంగల్‌లో రెండో అతిపెద్ద క్యాన్సర్ హాస్పిటల్

- నిమ్స్ తరహాలోనే వరంగల్ ఆస్పత్రికి ఎల్‌వోసీ సదుపాయం
- హన్మకొండలో ఐవీఎఫ్ సెంటర్, ఫుడ్ అండ్ డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్
- హైదరాబాద్ ప్రధాన ఆస్పత్రులపై భారం తగ్గించడమే లక్ష్యం

ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక కేన్సర్ చికిత్స సేవలను అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతో వరంగల్‌లో రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద ప్రభుత్వ కేన్సర్ ఆస్పత్రిని ఏర్పాటు చేయనున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. వరంగల్ రీజనల్ కేన్సర్ హాస్పిటల్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులను వేగవంతం చేసి, ఈ ఏడాది చివరికల్లా ప్రజలకు అందు బాటులోకి తీసుకువస్తామని మంత్రి వెల్లడించారు.సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని తన చాంబర్‌లో మంత్రి కొండా సురేఖతో కలసి వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల వైద్యారోగ్య సేవలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజులతో పాటు ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, డీఎంఈ వాణి, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్, ఆయా జిల్లాల హెల్త్ అధికారులు మరియు హాస్పిటల్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.ఈ సమీక్షలో ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, జనరల్ ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సీహెచ్‌సీలు) మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీలు) పనితీరుపై సుదీర్ఘంగా చర్చించారు. ఆయా ప్రాంతాల్లో నిరుపేద ప్రజలకు అందుతున్న చికిత్సలు, మౌలిక వసతులు, సిబ్బంది కొరత వంటి సమస్యలను ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాప్రతినిధులు సూచించిన అంశాలను తక్షణమే పరిశీలించి, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని అక్కడే ఉన్న అధి కారులను మంత్రి ఆదేశించారు.వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ప్రస్తుతం 29 విభాగాల్లో స్పెషాలిటీ వైద్య సేవలు అందుతుండగా, త్వరలోనే మరో 9 రకాల సూపర్ స్పెషాలిటీ సేవలను ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను తక్షణమే వేగవంతం చేయాలని హెల్త్ సెక్రటరీకి సూచించారు. మొత్తం ఉత్తర తెలంగాణ జిల్లాలకు వరంగల్ నగరమే ప్రధాన వైద్య కేంద్రంగా (మెడికల్ హబ్) మారబోతోందని, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణంతో ఇక్కడి రోగులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి తరహాలోనే వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి కూడా నేరుగా లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ) మంజూరు చేసే సదుపాయాన్ని కల్పిస్తామని మంత్రి తెలిపారు. ఆస్పత్రికి అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాలు, నిపుణులైన డాక్టర్లు, నర్సింగ్ సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమిస్తా మన్నారు. దీనితో పాటు జనగామ, నర్సంపేటలోని జనరల్ హాస్పిటళ్లు, మెడికల్ కాలేజీలను మరింత బలోపేతం చేసి, మౌలిక వసతులు పెంచుతామని హామీ ఇచ్చారు.హన్మకొండ జిల్లాలో సంతానలేమితో బాధప డుతున్న పేదల కోసం ప్రభుత్వ ఐవీఎఫ్ సెంటర్‌ను, అలాగే ఆహారం మరియు ఔషధాల నాణ్యతను పరీక్షించే ఫుడ్ అండ్ డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి చెప్పారు. ప్రాంతీయ నేత్ర వైద్యాశాల (రీజనల్ ఐ హాస్పిటల్)లో కూడా అత్యాధునిక కంటి చికిత్స సేవలను అందుబాటులోకి తెస్తామన్నారు. ఇక ఎంజీఎం ఆస్పత్రి పాలన మరింత మెరుగ్గా సాగేందుకు అడిషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ స్థాయి అధికారిని రెగ్యులర్ సూపరింటెండెంట్‌గా నియమిస్తామని స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలకు డయాలసిస్ సేవలను చేరువ చేసేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఇప్పటికే పరకాల, వర్ధన్నపేట, స్టేషన్ ఘన్‌పూర్, బచ్చన్నపేట, పాలకుర్తి, కమలాపూర్ ప్రాంతాలకు డయాలసిస్ కేంద్రాలను మంజూరు చేశామని చెప్పారు.

# రేవంత్ రెడ్డికి నామినేషన్ పత్రం నింపడం కూడా రాదు


**న్యూఢిల్లీ, వెలుతురు, ఆగస్టు 4:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇతరుల సహాయం లేనిదే సొంతంగా ఎన్నికల నామినేషన్ పత్రాన్ని కూడా పూర్తి చేసే అర్హత, జ్ఞానం లేవని, అలాంటి వ్యక్తి నేడు రాష్ట్రాన్ని ఏలుతూ ఇంజనీరింగ్, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థుల చదువులను, నైపుణ్యాలను అవమానించడం అత్యంత శోచనీ యమని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రెండో వ్యక్తి సహాయం తీసుకోకుండా రేవంత్ రెడ్డి ఒక నామినేషన్ ఫారాన్ని పూరించగలరా అని ఆయన ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. సొంతంగా చదువు లేని ముఖ్యమంత్రి తన వద్దే విద్యాశాఖను ఉంచుకోవడం విడ్డూరంగా ఉందని, తక్షణమే ఆ విభాగాన్ని డి శ్రీధర్ బాబు లాంటి ఉన్నత విద్యావం తుడైన మంత్రికి అప్పగించాలని డిమాండ్ చేశారు.మంగళవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీలను నెర వేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గతంలో పదిహేనేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ నాయకులు ఏ రకంగానైతే అబద్ధపు మాటలతో కాలాన్ని వెళ్లదీశారో, నేడు రేవంత్ రెడ్డి కూడా అదే రీతిలో బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రోజుకో ప్రకటన చేస్తూ రాష్ట్రాన్ని చీకట్లోకి నెడుతు న్నారని, సీఎం ఇచ్చే స్టేట్‌మెంట్లు చూస్తుంటే తెలంగాణ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఎంతో కష్టపడి 65 శాతం తరగతులకు హాజరై, పరీక్షలు రాసి పట్టాలు పొందిన ఇంజనీరింగ్ విద్యార్థులకు కనీసం ఒక అప్లికేషన్ ఫారం కూడా నింపడం రాదంటూ ముఖ్యమంత్రి బహిరంగంగా మాట్లాడటం సిగ్గుచేటని అర్వింద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో నాణ్యమైన ఇంజనీర్లను తయారు చేస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని, అలాంటిది మన విద్యార్థుల సామర్థ్యంపై స్వయంగా ముఖ్యమంత్రే అనుమానాలు వ్యక్తం చేస్తే వారికి ఉద్యోగాలు ఇవ్వడానికి ఏ సంస్థ ముందుకు వస్తుందని ప్రశ్నించారు. ఈ రకమైన దిగజారుడు వ్యాఖ్యల వల్ల లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా, ఒక ప్రభుత్వ కార్యక్రమంలో ముఖ్యమంత్రి విద్యార్థులను, విద్యా వ్యవస్థను అవమానిస్తూ మాట్లాడుతుంటే, అక్కడే ఉన్న ఉపాధ్యాయులు దానికి మద్దతుగా చప్పట్లు కొట్టడం దారుణమని అర్వింద్ పేర్కొన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న ఈ రోజుల్లో కూడా ఆడపిల్లలకు సరైన టాయిలెట్ సదుపాయాలు లేని ప్రభుత్వ పాఠశాలలు ఎన్నో ఉన్నాయని గుర్తుచేశారు. ఉన్న పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, బాగు చేయకపోగా, కేవలం కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు దండుకోవడానికే కొత్తగా స్కూల్ భవనాలు నిర్మిస్తామని గొప్పలు చెబుతున్నారని ఆరోపించారు. టీచర్లకు ఇవ్వాల్సిన పీఆర్సీ బకాయిలు చెల్లించలేని సీఎం, ఉపాధ్యాయుల సంక్షేమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.ము ఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నప్పటికీ రేవంత్ రెడ్డి ఇంకా ప్రతిపక్ష నాయకుడిలాగే విమర్శలు చేయడం మానలేదని ఎంపీ అర్వింద్ ఎద్దేవా చేశారు. గతంలో తెలంగాణ ప్రతినిధులు ఎక్కడికైనా వెళ్తే చెప్పులు ఎత్తుకెళ్లే వారు వచ్చినట్లు చూసేవారని సీఎం మాట్లాడటం వల్ల రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటోందన్నారు.

# సభకు రావడానికి మోదీ, షా భయపడుతున్నారు

**న్యూఢిల్లీ, వెలుతురు, ఆగస్టు 4:**

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై మరియు కేంద్ర హోం మంత్రి అమిత్ షా వైఖరిపై ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అయోధ్య రామమందిర విరాళాల చోరీ, విద్యార్థులపై జరిగిన దారుణమైన లాఠీఛార్జ్ ఘటనలపై ప్రతిపక్షాలు వేస్తున్న ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వలేక ప్రధాని మోదీ, అమిత్ షాలు భయపడి పారిపోతున్నారని ఆరోపించారు. అత్యున్నతమైన పార్లమెంట్ సభలకు హాజరుకాకుండా తప్పించు తిరుగుతూ వారు ప్రజాస్వామ్య వ్యవస్థను, పార్లమెంటును తీవ్రంగా అవమానిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో నెలకొన్న ఈ రెండు ప్రధాన అంశాలపై వాస్తవాలు వెలుగులోకి రావాలంటే పార్లమెంటు ఉభయ సభల్లోనూ తక్షణమే సమగ్రమైన చర్చ జరగాలని ఖర్గే గట్టిగా డిమాండ్ చేశారు.రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్న తనకు కూడా ఈ సున్నితమైన అంశంపై మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం పట్ల మల్లిఖార్జున ఖర్గే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు దేశవ్యాప్తంగా భక్తులు ఇచ్చిన విలువైన కానుకలు, నగదు విరాళాలు, భూముల కొనుగోళ్లు మరియు ట్రస్ట్ నిర్వహణలో భారీగా నిధుల దుర్వినియోగం, చోరీ జరిగాయని తీవ్రమైన ఆరోపణలు వచ్చాయని ఆయన గుర్తుచేశారు. ఈ అక్రమాలపై ప్రభుత్వం సభలో నోరు విప్పకపోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.ఈ విరాళాల వ్యవహారం అనేది దేశంలోని కోట్లాది మంది రామభక్తుల విశ్వాసానికి, భావోద్వేగాలకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన విషయమని ఖర్గే పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఈ ట్రస్ట్ ఏర్పాటు ప్రక్రియ స్వయంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే జరిగిందని, ట్రస్ట్ ఏర్పాటుకు సంబంధించిన అధికారిక ప్రకటనను ప్రధాని మోదీ స్వయంగా లోక్‌సభలోనే చేశారని గుర్తుచేశారు. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం ట్రస్ట్‌కు 70 ఎకరాలకు పైగా విలువైన భూమిని కూడా కేటాయించిందని తెలిపారు. భూమి పూజ మొదలుకుని ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం వరకు ప్రతి ప్రధాన కార్యక్రమంలోనూ ప్రధాని స్వయంగా పాల్గొన్నారని స్పష్టం చేశారు.ఇంతటి ప్రాధాన్యత కలిగిన ట్రస్ట్‌లో కానుకల చోరీ, భూ అక్రమాలపై తీవ్ర ఆరోపణలు వచ్చినప్పుడు దానికి సంబంధించి సమాధానం చెప్పే బాధ్యత నుంచి ప్రధాని మోదీ ఎట్టి పరిస్థి తుల్లోనూ తప్పించుకోలేరని ఖర్గే స్పష్టం చేశారు. ప్రతిపక్షాలపై విచారణల పేరుతో దాడులు చేసే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సీబీఐ (CBI), ఆదాయపు పన్ను (ఐటీ) శాఖలు మరి ఇప్పుడు ఎక్కడ దాక్కున్నాయో ప్రధాని సభకు స్పష్టం చేయాలని నిలదీశారు. శ్రీరాముని పవిత్రమైన పేరుతో భక్తుల సొమ్మును దోచుకున్న వారు వెంటనే దేశ ప్రజలందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని, నిజాన్ని దాచిపెట్టి దేశాన్ని తప్పుదోవ పట్టించడం ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు.అనంతరం పార్లమెంటు భవనం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ సభ సమర్థ వంతంగా, సజావుగా సాగాలన్నా, ప్రజా సమస్యలపై సమగ్రమైన చర్చ జరగాలన్నా ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా సభకు రావడం అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com